News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 03 | సంచిక :283 | ఖమ్మం | సోమవారం నవంబర్ 24, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

సత్యసాయి సేవలు గొప్పవి

- డబ్బు, పదవి ఉన్నా లభించని ప్రశాంతత పుట్టపర్తిలో దొరుకుతుందని ప్రముఖులు ఇక్కడికి వస్తారు: సీఎం చంద్రబాబు
- ప్రేమ ద్వారా ఏదైనా సాధించవచ్చని సత్యసాయిబాబా నిరూపించారు: సీఎం రేవంత్

- ప్రశాంతి నిలయానికి 75 ఏళ్లు పూర్తి
- పుట్టపర్తిలో సత్యసాయి శత జయంతి వేడుకలు
- పాల్గొన్న ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, సీఎం చంద్రబాబు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి
- బాబా స్ఫూర్తితో సత్యసాయి ట్రస్ట్ సేవలు అమోఘం అన్న సీఎం
- కోట్లాది రూపాయలతో తాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం
- తెలంగాణలోనూ అధికారికంగా సత్యసాయి వేడుకలు జరుపుతామని ప్రకటన

పుట్టపర్తిలోని ప్రశాంతి నిలయం ఆధ్యాత్మిక సంబరాలకు వేదికైంది. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాలతో పాటు, ఈ ఆధ్యాత్మిక కేంద్రం ఏర్పాటై 75 వసంతాలు పూర్తయిన సందర్భంగా ఈ వేడుకలకు మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. ఆదివారం జరిగిన ఈ ఉత్సవాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. తొలుత వారు సత్యసాయి మహా సమాధిని దర్శించుకుని నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో సీఎం చంద్రబాబు ప్రసంగిస్తూ సత్యసాయి బోధనలు, ఆయన స్ఫూర్తితో కొనసాగుతున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు.సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, అహింస అనే పంచ సూత్రాలతో పాటు 'లవ్ ఆల్, సర్వ్ ఆల్.. హెల్ప్ ఎవర్, హర్ట్ నెవర్' అనే సిద్ధాంతంతో సత్యసాయి బాబా కోట్లాది మంది జీవితాలను ప్రభావితం చేశారని చంద్రబాబు అన్నారు. 86 ఏళ్ల తన జీవన ప్రయాణంలో విశ్వశాంతిని, సకల జనుల సంక్షేమాన్ని ఆకాంక్షించారని గుర్తుచేశారు. డబ్బు, పదవి ఉన్నా లభించని ప్రశాంతత పుట్టపర్తిలో దొరుకుతుందని, అందుకే దేశ విదేశాల నుంచి ఎందరో ప్రముఖులు ఇక్కడికి వచ్చి ఆయన మార్గాన్ని అనుసరించారని చెప్పారు. ప్రశాంతి నిలయం ఒక గొప్ప ఎనర్జీ సెంటర్ అని అభివర్ణించారు.

మానవ సేవే మాధవ సేవగా భావించి 1960లో సత్యసాయి సంస్థలను స్థాపించి సేవలకు రూపమిచ్చారని సీఎం వివరించారు. సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ ద్వారా విద్య, వైద్యం, తాగునీరు వంటి రంగాల్లో అద్భుతమైన సేవలు అందిస్తున్నారని ప్రశంసించారు. 102 పాఠశాలల ద్వారా 60 వేల మందికి ఉచిత విద్య, ఆసుపత్రుల ద్వారా

వివరాలు 2లో..

తెలంగాణ మంత్రుల వాట్సాప్ గ్రూపుపై హ్యాకర్ల పంజా...

ఎస్బీఐ కేవైసీ పేరుతో మోసాలు

- తెలంగాణ మంత్రుల వాట్సాప్ మీడియా గ్రూపులపై సైబర్ దాడి
- ఎస్బీఐ కేవైసీ అప్‌డేట్ పేరుతో మోసపూరిత సందేశాలు
- హానికరమైన ఏపీకే ఫైల్స్ ద్వారా వ్యక్తిగత వివరాల చోరీ
- గుర్తుతెలియని లింక్స్ క్లిక్ చేయొద్దని పోలీసుల హెచ్చరిక

తెలంగాణలో సైబర్ నేరగాళ్లు మరోసారి రెచ్చిపోయారు. ఈసారి ఏకంగా రాష్ట్ర మంత్రులనే లక్ష్యంగా చేసుకుని వారి వాట్సాప్ మీడియా గ్రూపులను హ్యాక్ చేశారు. ఎస్బీఐ (స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా) కేవైసీ అప్‌డేట్ పేరుతో సాగుతున్న ఈ మోసం రాష్ట్ర రాజకీయ వర్గాల్లో తీవ్ర కలకలం రేపుతోంది. ఈ ఘటనపై సైబర్ క్రైమ్ పోలీసులు దర్యాప్తు ప్రారంభించి, ప్రజలకు కీలక హెచ్చరికలు జారీ చేశారు.

మోసం ఎలా జరుగుతోంది?

హ్యాకర్లు అత్యంత పకడ్బందీగా ఈ దాడికి పాల్పడ్డారు. ముందుగా మంత్రులు, వారి మీడియా సిబ్బంది ఉన్న వాట్సాప్ గ్రూపుల్లోకి వివిధ మార్గాల్లో చొరబడ్డారు. ఆ తర్వాత గ్రూప్ పేరు, డీపీ (డిస్‌ప్లే పిక్చర్)లను ఎస్బీఐ బ్యాంకు అధికారిక లోగో, పేరుతో మార్చేశారు. దీంతో గ్రూపులోని సభ్యులు దాన్ని నిజమైన సందేశంగా భ్రమపడేలా చేశారు. అనంతరం, "మీ ఎస్బీఐ ఖాతాకు ఆధార్ నంబర్ అప్‌డేట్ కాలేదు.

వివరాలు 2లో..

సీజేఐగా జస్టిస్ సూర్యకాంత్ నేడు ప్రమాణం

- 53వ చీఫ్ జస్టిస్‌గా పదవిలో 15 నెలలు
- ఆదివారం పదవీ విరమణ చేసిన జస్టిస్ గవాయ్

భారత న్యాయవ్యవస్థలో ఒక నూతన అధ్యాయానికి తెరలేవనుంది. సుప్రీం కోర్టు 53వ ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ)గా జస్టిస్ సూర్యకాంత్ సోమవారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ప్రస్తుత సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ ఆదివారం పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో, ఆయన స్థానంలో జస్టిస్

వివరాలు 2లో..

గ్లోబల్ సమ్మిట్‌కు అంతర్జాతీయ స్థాయి ఏర్పాట్లు...

స్వయంగా పరిశీలించిన సీఎం రేవంత్ రెడ్డి

- డిసెంబర్ 8, 9 తేదీల్లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్
- హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో ఏర్పాట్లను సమీక్షించిన సీఎం రేవంత్
- అంతర్జాతీయ ప్రమాణాలతో ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశం
- ప్రజా ప్రభుత్వం రెండేళ్ల విజయాలను ప్రదర్శించనున్న సర్కార్
- సదస్సులో 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్ డాక్యుమెంట్ విడుదల

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించ తలపెట్టిన 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్' ఏర్పాట్లపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం సమీక్ష నిర్వహించారు.

వివరాలు 2లో..

పైరసీకి నో బ్రేక్..

ఒక్క రోజులోనే మూవీరూల్జ్ లో కొత్త మూవీలు

- శుక్రవారం రిలీజైన సినిమాలన్నీ మూవీ రూల్జ్‌లో ప్రత్యక్షం
- థియేటర్ లో రికార్డు చేసి పైరసీ సైట్ లో అప్ లోడ్
- ప్రేమంటే, రాజు వెడ్స్ రాంబాయి సహా ఇతర సినిమాలు కూడా..

వివరాలు 2లో..

ప్రపంచ అభివృద్ధికి ఆరు సూత్రాలు..

ప్రతిపాదించిన ప్రధాని మోదీ

దక్షిణాఫ్రికాలోని జెహాన్నెస్ బర్గ్ లో జరిగిన జీ20 శిఖరాగ్ర సమావేశంలో ప్రధాని మోదీ పలు కీలక సంస్కరణలకు ప్రతిపాదనలు చేశారు. AI దుర్వినియోగం నియంత్రణ, భద్రతా మండలిలో సంస్కరణలు, గ్లోబల్ హెల్త్ కేర్ రెస్పాన్స్, వంటి కీలక ప్రతిపాదనలు చేశారు మోదీ.

దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రామఫోసా అధ్యక్షతన జరిగిన జీ20 నేతల శిఖరాగ్ర సమావేశానికి ప్రపంచ నేతలు హాజరయ్యారు. ఒకరోజు ముందుగానే జోహెన్నెస్ బర్గ్ చేరుకున్న ప్రధాని మోదీ ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోని చర్చలు జరిపారు. సమావేశాల సందర్భంగా ప్రధాని మోదీ జీ20 దేశాల నేతృత్వంలో కొత్త చొరవకు భారత్ తరపున ఆరు ప్రధాన ప్రతిపాదనలు సమర్పించారు. డ్రగ్స్, ఉగ్రవాదాన్ని ఎదుర్కొనేందుకు డ్రగ్స్ అక్రమ రవాణాపై తక్షణ చర్యలు చేపట్టాలని మొదటి ప్రతిపాదన చేశారు.

వివరాలు 2లో..

రేబిస్ వ్యాక్సిన్ నిల్వల్లేవ్..

సెంట్రల్ మెడిసిన్ స్టోర్లకు అరకొరగా సరఫరా

కుక్క కాటేస్తే ప్రైవేటుకు పరుగెత్తాల్సిందే

సూర్యాపేట జిల్లాలోని ఒక మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఇటీవల కుక్కకాటుతో బాధితుడు వెళ్లారు. అక్కడ యాంటీ రేబిస్ వ్యాక్సిన్ (ఏఆర్‌వీ) లేకపోవడంతో వైద్య సిబ్బంది జిల్లా కేంద్రానికి వెళ్లాలని సూచించారు. చేసేదేం లేక ఆయన ప్రైవేటుకు వెళ్లి వ్యాక్సిన్ తీసుకున్నారు.

ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రికి పెద్ద సంఖ్యలో కుక్కకాటు బాధితులు వస్తుంటారు. ఇక్కడ కొంత కాలంగా ఏఆర్‌వీ సరిపడా లేకపోవడంతో పరిసరాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచి టీకాలను తెప్పించి సర్దుబాటు చేస్తున్నారు.

వివరాలు 2లో..

సత్యసాయి సేవలు గొప్పవి

మొదటి పేజీ తరువాయి

రోజుకు 3 వేల మందికి ఉచిత వైద్యం అందుతోందన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల్లో రూ.550 కోట్లతో 1600 గ్రామాలకు తాగునీరు అందించారని, ఒక్క చెన్నై నగరానికే రూ.250 కోట్లు ఖర్చు చేశారని తెలిపారు. నేడు 140 దేశాల్లో 2 వేల కేంద్రాలతో, 7.50 లక్షల మంది సేవా సభ్యులతో సత్యసాయి సంస్థలు విస్తరించడం గర్వకారణమని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఈ వేడుకలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఇదే విధంగా తెలంగాణ ప్రభుత్వం కూడా అధికారికంగా ఉత్సవాలు నిర్వహిస్తున్నందుకు ఆ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డికి అభినందనలు తెలిపారు. సత్యసాయి బోధనలతో వసుధైక కుటుంబ భావనను నిలబెట్టుకుందామని పిలుపునిచ్చారు.

ప్రభుత్వాలతో పోటీపడి సేవ చేశారు సీఎం రేవంత్ రెడ్డి

పుట్టపర్తిలో ఆదివారం జరిగిన శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాబా శత జయంతి వేడుకల్లో పాలుపంచుకోవడం తనకు లభించిన అరుదైన గౌరవంగా భావిస్తున్నానని తెలిపారు. సత్యసాయి జన్మించి నడయాడిన ఈ నేల ఎంతో పవిత్రమైనదని, ప్రపంచ నలుమూలల నుంచి ప్రముఖులు ఈ వేడుకలకు హాజరుకావడమే అందుకు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భారత ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, త్రిపుర గవర్నర్ ఎన్. ఇంద్రసేనా రెడ్డి తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

ప్రజలలోనే భగవంతుడిని చూసి, ప్రేమతో వారిని గెలుచుకున్న గొప్ప వ్యక్తి సత్యసాయి అని రేవంత్ రెడ్డి అభివర్ణించారు. ఆయన చేసిన నిస్వార్థ సేవలే ఆయన్ను దైవంగా పూజించేలా చేశాయని అన్నారు. బాబా భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన స్ఫూర్తి కోట్లాది మందిలో నేటికీ సజీవంగా ఉందని చెప్పారు. "ప్రేమతో ఏదైనా సాధించవచ్చని బాబా నిరూపించారు. ఆయన ఆత్మ మనందరిలోనూ ఉంది. మీ అందరిలోనూ ఆ స్ఫూర్తి కనిపిస్తోంది" అని ఆయన సభికులను ఉద్దేశించి అన్నారు.

సత్యసాయి ట్రస్ట్ సేవలు కేవలం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌కే పరిమితం కాకుండా తమిళనాడు, కర్ణాటకతో పాటు ప్రపంచవ్యాప్తంగా 140 దేశాల్లో విస్తరించడం అభినందనీయమని సీఎం పేర్కొన్నారు. విద్య, వైద్యం, తాగునీరు వంటి కీలక రంగాల్లో ట్రస్ట్ అందిస్తున్న సేవలు ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. ప్రత్యేకించి, ఉమ్మడి పాలమూరు (మహబూబ్‌నగర్) జిల్లాలో తీవ్రమైన తాగునీటి సమస్యను పరిష్కరించి ప్రజల దాహార్తిని తీర్చిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు.సత్యసాయి ట్రస్ట్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను

మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. తెలంగాణలో ట్రస్ట్ సేవా కార్యక్రమాల విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్ని విధాలా సంపూర్ణ సహకారం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. త్వరలోనే తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తామని ఈ వేదికగా ఆయన కీలక ప్రకటన చేశారు.

పైరసీకి నో బ్రేక్..

హైదరాబాద్: పైరసీ మాఫియా టాలీవుడ్ కు పెద్ద తలనొప్పిగా మారింది. కోట్లాది రూపాయల బడ్జెట్తో నిర్మించిన సినిమాలు ప్రేక్షకుల ముందుకు వచ్చిన వెంటనే పైరసీ సైట్ల దెబ్బకు తీవ్ర నష్టాలను చవిచూస్తున్నాయి. ఇప్పటికే ఐ బొమ్మ, బప్పం టీవీ సైట్లు బ్లాక్ చేసినా, మూవీ పైరసీ దందా మాత్రం ఆగడం లేదు. తెలంగాణ సైబర్ క్రైమ్ పోలీసులు మూవీ పైరసీ వైబ్ సైట్లపై ఉక్కు పాదం మోపుతున్నప్పటికీ పైరసీకి బ్రేక్ పడటం లేదు. మూడు పువ్వులు ఆరుకాయలు అన్నట్లుగా మూవీ రూల్డ్ మాత్రం యథేచ్ఛగా దందాను కొనసాగిస్తోంది.

తన కార్యకలాపా లను ఎప్పటికప్పుడు దారులు మార్చుకుంటూ, సాంకేతిక మార్పులు చేసుకుంటూ సినీ పరిశ్ర మకు సవాలు విసురుతోంది. ముఖ్యంగా ఈశు క్రవారం విడుదలైన సినిమాలు ఒక్కరోజు కూడా గడవక ముందే మూవీ రూల్డ్ లో ప్రత్యక్షమయ్యా యి. అల్లరి నరేశ్ నటించిన 12ఏ రైల్వే కాలనీ, సంతాన ప్రాప్తిరస్తు, రాజు వెడ్స్ రాంబాయి. ప్రేమంటే సినిమాలను థియేటర్ లో క్యాం కార్టర్ ద్వారా రికార్డ్ చేసిన ప్రింట్లను అన్లోడ్ చేశారు. థియేటరు వెళ్లి టికెట్లు కొనుగోలుచేయలేని లేదా చేయకూడదనుకునే ప్రేక్షకులను ఈ పైరసీ ప్రింట్లు ఆకర్షిస్తున్నాయి. దీనివల్ల టాక్సీస్ ఆదాయం గణనీయంగా పడిపోతోం ది. నిర్మాతలకు వచ్చే లాభాలపై, పంపిణీదారుల ఆదాయంపై తీవ్ర ప్రభావం చూపుతోంది.

ఇప్పటికే ఐ బొమ్మరవిపై పోలీసులు విచారణను వేగవంతం చేసినప్పటికీ ఈ పైరసీ మాఫియా ఒక్కొక్కరిని అరెస్టు చేసినా, కొత్త వెబ్సైట్లు, కొత్త డొమైన్ పేర్లతో మళ్ళీ మళ్ళీ పుట్టుకొస్తూనే ఉన్నాయి. దీని వెనుక బలమైన అంతర్జాతీయని నెట్ వర్క్, సాంకేతిక నిపుణుల బృందం పనిచేస్తు న్నట్లు తెలుస్తోంది. ఓవైపు ఐబొమ్మ రవి విచారణ కొనసాగుతుండగానే.. ఇంకోవైపు పైరసీ వెబ్ సైట్లలో కొత్త సినిమాలు వైబ్సైట్లో అప్లోడ్ కావడం సైబర్ క్రైమ్ పోలీసులకు సవాల్ గా మారింది. ఐబొమ్మవన్, మూవీ రూల్జ్ లు ఎలా కట్టడి చేయాలన్నది ఇప్పుడు పోలీసులకు కొత్త సవాల్ గా ఎదురైంది అటు పైరసీదందాతో తీవ్రంగా నష్టపోతున్నామంటూ సినిమా నిర్మా తలు వాపోతున్నారు.

సీజేఐగా జస్టిస్ సూర్యకాంత్ నేడు ప్రమాణం

మొదటి పేజీ తరువాయి

సూర్యకాంత్ బాధ్యతలు చేపట్టను న్నారు. ఈ నియామకానికి సంబంధించిన ప్రక్రియ అక్టోబర్ 30న పూర్తయింది. ఆయన ఈ పదవిలో 2027 ఫిబ్రవరి 9 వరకు, అంటే సుమారు 15 నెలల పాటు కొనసాగుతారు. తన కెరీర్‌లో అనేక చరిత్రాత్మక, సంచలనాత్మక తీర్పులలో భాగస్వామి అయిన జస్టిస్ సూర్యకాంత్ నియామకంపై న్యాయవర్గాల్లో ఆసక్తి నెలకొంది.

సాధారణ కుటుంబం నుంచి అత్యున్నత స్థాయికి..!

జస్టిస్ సూర్యకాంత్ 1962 ఫిబ్రవరి 10న హర్యానాలోని హిసార్ జిల్లాకు చెందిన ఒక సాధారణ రైతు కుటుంబంలో జన్మించారు. తన న్యాయవాద వృత్తిని హిసార్ జిల్లా కోర్టులోనే ప్రారంభించి, ఆ తర్వాత పంజాబ్, హర్యానా హైకోర్టులో ప్రాక్టీస్ చేశారు. అంచెలంచెలుగా ఎదుగుతూ 2018లో హిమాచల్ ప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమితులయ్యారు. అక్కడి నుంచి సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. రాజ్యాంగపరమైన అంశాలు, పౌర స్వేచ్ఛ, ఎన్నికల సంస్కరణలు, లింగ సమానత్వం వంటి అనేక కీలక కేసుల విచారణలో ఆయన తనదైన ముద్ర వేశారు.

జస్టిస్ సూర్యకాంత్ కీలక తీర్పులు

జస్టిస్ సూర్యకాంత్ తన కెరీర్‌లో దేశ గమనాన్ని ప్రభావితం చేసిన పలు రాజ్యాంగ ధర్మాసనాల్లో సభ్యుడిగా ఉన్నారు. ఆయన భాగస్వామి అయిన కొన్ని ముఖ్యమైన తీర్పులు ఇక్కడ ఉన్నాయి:ఆర్టికల్ 370 రద్దు: జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే ఆర్టికల్ 370ని రద్దు చేస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని సమర్థించిన చరిత్రాత్మక ధర్మాసనంలో జస్టిస్ సూర్యకాంత్ సభ్యుడిగా ఉన్నారు. ఇది ఆధునిక భారత న్యాయ చరిత్రలో అత్యంత ప్రభావవంతమైన తీర్పులలో ఒకటిగా నిలిచిపోయింది.దేశద్రోహం చట్టం (సెక్షన్ 124%ూ%): వలసపాలకుల కాలం నాటి దేశద్రోహం చట్టం వినియోగాన్ని నిలిపివేస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వుల బెంచ్‌లో ఆయన కూడా ఉన్నారు. ఈ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం పునఃసమీక్షించే వరకు కొత్త ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయవద్దని ఆ తీర్పు ఆదేశించింది. ఇది భావప్రకటనా స్వేచ్ఛకు దక్కిన గొప్ప విజయంగా పరిగణించబడింది.పెగాసస్ స్పైవేర్ కేసు: పెగాసస్ స్పైవేర్ ద్వారా నిఘా ఆరోపణలపై విచారణ జరిపిన ధర్మాసనంలో జస్టిస్ సూర్యకాంత్ పాలుపంచుకున్నారు. ఈ కేసులో సైబర్ నిపుణులతో ఒక కమిటీని నియమించిన కోర్టు.. "జాతీయ భద్రత పేరు చెప్పి ప్రభుత్వానికి పూర్తి స్వేచ్ఛ ఇవ్వలేం" అని స్పష్టం చేసింది.ఎన్నికల పారదర్శకత: బీహార్‌లో ఓటర్ల జాబితా సవరణ సందర్భంగా 65 లక్షల మంది ఓటర్లను తొలగించిన వివరాలను బయటపెట్టాలని ఎన్నికల సంఘాన్ని ఆదేశించిన బెంచ్‌లో ఆయన ఉన్నారు. ఇది ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతకు పెద్దపీట వేసింది.లింగ సమానత్వం: అన్యాయంగా పదవి నుంచి తొలగించబడిన ఒక మహిళా సర్పంచ్‌ను తిరిగి నియమించాలని తీర్పునివ్వడంతో పాటు, సుప్రీంకోర్టు సహా దేశంలోని అన్ని బార్ అసోసియేషన్లలో మహిళలకు మూడింట ఒక వంతు సీట్లు రిజర్వ్ చేయాలని ఆదేశించారు.పీఎం భద్రతా లోపం: 2022లో పంజాబ్‌లో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన సందర్భంగా జరిగిన భద్రతా లోపంపై విచారణకు జస్టిస్ ఇందు మల్హోత్రా నేతృత్వంలో కమిటీని నియమించిన ధర్మాసనంలో ఆయన భాగస్వామి.వన్ ర్యాంక్-వన్ పెన్షన్ (ఓఆర్ఓపీ): కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఓఆర్ఓపీ పథకం రాజ్యాంగబద్ధమేనని ధ్రువీకరించిన బెంచ్‌లో ఆయన కూడా ఉన్నారు.

ఈ నేపథ్యంలో, ఆయన పదవీకాలంలో భారత న్యాయవ్యవస్థలో మరిన్ని కీలక సంస్కరణలు, చరిత్రాత్మక తీర్పులు వెలువడతాయని నిపుణులు ఆశిస్తున్నారు.

రేబిస్ వ్యాక్సిన్ నిల్వల్లేవ్..

రాష్ట్రంలో కుక్క కాటుకు గురైనవారు, కోతులు కరిచిన బాధితులు నిత్యం వందల సంఖ్యలో ఆసుపత్రులకు వస్తుంటారు. రేబిస్ వ్యాధి సోకకుండా ఉండాలంటే కరిచిన వెంటనే ఏఆర్‌వీ ఇప్పించాలి. సాధారణంగా మూడు డోసులు, తీవ్రతను బట్టి ఎక్కువ డోసులు తీసుకోవాలని వైద్యులు సూచిస్తారు. కానీ జిల్లాల్లో సర్కారు దవాఖానాలకు వ్యాక్సిన్లు పంపే సెంట్రల్ మెడిసిన్ స్టోర్ (సీఎంఎస్)లలో రేబిస్ వ్యాక్సిన్ నిల్వలు దాదాపు అడుగంటాయి. వేల సంఖ్యలో ఉండాల్సిన వయల్స్ పదుల సంఖ్యలోనే అందుబాటులో ఉన్నాయి. సీఎంఎస్ నుంచే ఆయా జిల్లాల్లోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రులు, జిల్లా, ఏరియా ఆసుపత్రులు, సీహెచ్‌సీలు, పీహెచ్‌సీలకు వ్యాక్సిన్లను సరఫరా చేయాలి. కానీ సీఎంఎస్‌లలోనే టీకా వయళ్లు సరిపడా లేకపోవడంతో సరఫరా అరకొరగా ఉంటోంది. హైదరాబాద్ జిల్లాకు సరఫరా చేసే సీఎంఎస్‌లో ఏఆర్‌వీ వయల్స్ కొద్ది మొత్తంలోనే ఉన్నట్టు సమాచారం. వరంగల్ ఎంజీఎం, కరీంనగర్, నిజామాబాద్, నల్గొండ జనరల్ ఆసుపత్రులకు నిత్యం పెద్ద సంఖ్యలో బాధితులు వస్తుంటారు. నిల్వలు తగ్గిపోవడంతో రాష్ట్రంలో మరో వారంలో ఏఆర్‌వీల కొరత తీవ్రం కానుంది.

ఇదీ పరిస్థితి..

కొన్ని జిల్లాల సీఎంఎస్‌ల నిల్వలను పరిశీలిస్తే.. మంచిర్యాలలో 20, నల్గొండలో 20, సిద్దిపేటలో 40, పెద్దపల్లిలో 10, కరీంనగర్‌లో 23 మాత్రమే అందుబాటులో ఉన్నట్టు తెలుస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని సీఎంఎస్‌లలో కలిపి నిల్వలు లక్షల్లో ఉండాల్సి ఉండగా కేవలం 10 వేల లోపే ఉన్నట్టు తెలుస్తోంది. సర్కారు ఆసుపత్రిలో ఉచితంగా లభ్యం కావాల్సిన టీకా కోసం ప్రైవేటులో రూ.వందలు, రూ.వేలల్లో చెల్లించాల్సి వచ్చిందని కరీంనగర్‌కు చెందిన ఒక బాధితుడు వాపోయారు.

ఒక సెంట్రల్ మెడిసిన్ స్టోర్‌లో టీకాలు సరిపడా లేకపోవడంతో ఆ జిల్లాలోని బోధనాసుపత్రి వారు 200 వయళ్లు అడిగితే కేవలం 10 సరఫరా చేయడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది.

తెలంగాణ మంత్రుల వాట్సాప్ గ్రూపుపై హ్యాకర్ల పంజా...

- మొదటి పేజీ తరువాయి

ఈ-కేవైసీ ప్రక్రియను వెంటనే పూర్తి చేయకపోతే ఈ రాత్రికి మీ ఖాతా శాశ్వతంగా బ్లాక్ అవుతుంది" అంటూ గ్రూపులో నకిలీ సందేశాలు పంపించారు. ఈ సమస్యను సులభంగా పరిష్కరించుకోవడానికి అంటూ ఓ ఏపీకే (%ూ్రాఖ%) ఫైల్ లింక్‌ను కూడా షేర్ చేశారు. ఈ ఏపీకే ఫైల్ అత్యంత ప్రమాదకరమైన మాల్‌వేర్ అని సైబర్ నిపుణులు హెచ్చరిస్తున్నారు. పొరపాటున ఎవరైనా ఈ లింక్‌ను క్లిక్ చేసి, ఆ ఫైల్‌ను తమ ఫోన్‌లో ఇన్‌స్టాల్ చేస్తే వారి వ్యక్తిగత సమాచారం, బ్యాంకింగ్ వివరాలు, లాగిన్ పాస్‌వర్డ్‌లు మొత్తం హ్యాకర్ల చేతికి చిక్కుతాయి. తద్వారా బ్యాంకు ఖాతాలను పూర్తిగా ఖాళీ చేసే ప్రమాదం పొంచి ఉంది.

పోలీసుల హెచ్చరికలు

ఈ ఘటనపై తెలంగాణ సైబర్ క్రైమ్ పోలీసులు వెంటనే స్పందించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కీలక సూచనలు జారీ చేశారు. ఎస్బీఐ లేదా మరే ఇతర బ్యాంకు పేరుతో వచ్చే ఏపీకే ఫైల్స్‌ను ఎట్టిపరిస్థితుల్లోనూ డౌన్‌లోడ్ చేయవద్దని స్పష్టం చేశారు. గుర్తుతెలియని నంబర్ల నుంచి వచ్చే లింక్‌లను క్లిక్ చేయరాదని సూచించారు. ఒకవేళ పొరపాటున ఎవరైనా ఇలాంటి ఫైల్స్‌ను ఓపెన్ చేసి ఉంటే, ఆందోళనతో తమ బ్యాంకు ఖాతా బ్యాలెన్స్ చెక్ చేయకుండా, వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930 లేదా 15531కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు.ఇటీవల కాలంలో 'డిజిటల్ అరెస్ట్', ఆధార్/పాన్ అప్‌డేట్ వంటి పేర్లతో జరుగుతున్న మోసాల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని పోలీసులు హెచ్చరిస్తున్నారు. ప్రస్తుతం ఈ ఘటనపై దర్యాప్తు ముమ్మరం చేశారు. మంత్రులు, వారి సిబ్బంది తమ వాట్సాప్ గ్రూపులు, ఖాతాలను పునరుద్ధరించుకునే పనిలో నిమగ్నమయ్యారు.

సంపద సృష్టి, పంపిణీకి ప్రధాని సమ ప్రాధాన్యం

మొదటి పేజీ తరువాయి

శతజయంతి వేడుకల్లో పాల్గొనడానికి వచ్చిన ఉపరాష్ట్రపతి గోరంట్ల మండలం పాలసముద్రం సమీపంలో ఉన్న నాసిన్ (నేషనల్ అకాడమీ ఆఫ్ కస్టమ్స్ ఇండైరెక్ట్ ట్యాక్సెస్, నార్కొటిక్స్)ను సందర్శించారు. శిక్షణ పొందుతున్న ఐఆర్ఎస్ ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడారు. దేశంలో పరోక్ష పన్ను (జీఎస్టీ) వ్యవస్థను క్రమబద్ధీకరించడం ఒక మైలురాయిగా అభివర్ణించారు. ఉప రాష్ట్రపతి వెంట రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ ఉన్నారు. నాసిన్ డైరెక్టర్ జనరల్ డా.సుబ్రహ్మణ్యం, అదనపు డైరెక్టర్ జనరళ్లు ఉమాశంకర్, హారతి సక్సేనా, స్టీఫెన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ అభివృద్ధికి ఆరు సూత్రాలు..

మొదటి పేజీ తరువాయి

జీ20 సభ్య దేశాలనుంచి గ్లోబల్ హెల్త్ కేర్ రెస్పాన్ టీం ను ఏర్పాటు చేయాలని కోరారు. ఆఫ్రికా అభివృద్ధికి శ్రామిక శక్తి నిర్మించేందుకు జీ20 ఆఫ్రికా స్కిల్స్ మల్టిప్లయర్ ఇన్నోవేటివ్ ను మోదీ సూచించారు.

గ్లోబల్ ట్రేడిషనల్ నాలెడ్జ్ రిపోసిటరీ స్థాపనకు ప్రధాని మోదీ ప్రతిపాదించారు.

జీ20 ఓపెన్ శాటిలైట్ డేటా భాగస్వామ్యం

ఖనిజ రంగం అభివృద్ధికి జీ20 క్రిటికల్ మినరల్స్ సర్క్యులారిటీ ఇనిషియేటివ్ వంటి ఆరు ప్రతిపాదనలను ప్రధాని మోదీ %+%20 సమావేశంలో సూచించారు.

గ్లోబల్ సమ్మిట్‌కు అంతర్జాతీయ స్థాయి ఏర్పాట్లు...

- మొదటి పేజీ తరువాయి

డిసెంబర్ 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లోని భారత్ ఫ్యూచర్ సిటీలో జరగనున్న ఈ సదస్సు వేదికను ఆయన సందర్శించి, ఏర్పాట్లను పరిశీలించారు. సదస్సు ఏర్పాట్లు అంతర్జాతీయ స్థాయిలో ఉండాలని, ఏ లోటూ రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.ఈ సదస్సుకు వివిధ దేశాల రాయబారులు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతినిధులు హాజరవుతున్నందున, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. భద్రతా ఏర్పాట్లు అత్యంత కట్టుదిట్టంగా ఉండాలని, పాసులు లేనివారిని ఎట్టి పరిస్థితుల్లోనూ లోపలికి అనుమతించవద్దని సీఎం సూచించారు. వాహనాల పార్కింగ్ కోసం విశాలమైన ఏర్పాట్లు చేయాలని పోలీసులకు దిశానిర్దేశం చేశారు. భద్రతా సిబ్బందికి, మీడియా ప్రతినిధులకు కూడా తగిన సౌకర్యాలు కల్పించాలని తెలిపారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తవుతున్న సందర్భంగా ఈ సదస్సును ఓ పండుగలా నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. ప్రభుత్వ విజయాలను ప్రదర్శించేందుకు ఫ్యూచర్ సిటీలో భారీ వేదికను ఏర్పాటు చేయాలన్నారు. సదస్సు మొదటి రోజు (డిసెంబర్ 8న) ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తామని, రెండో రోజు (డిసెంబర్ 9న) తెలంగాణ భవిష్యత్ ప్రణాళికలతో కూడిన 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్ డాక్యుమెంట్‌ను విడుదల చేస్తామని తెలిపారు.ఈ సదస్సు ద్వారా ప్రపంచ పెట్టుబడిదారులను ఆకర్షించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సీఎం స్పష్టం చేశారు. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యమని, ఆ దిశగా ఈ సదస్సు కీలక పాత్ర పోషించాలని ఆయన అన్నారు.

ఏక్యూ ఖాన్ అణు నెట్‌వర్క్‌ను కూల్చిన 'మ్యాడ్ డాగ్'... సంచలన విషయాలు చెప్పిన అమెరికా మాజీ స్పై

పాకిస్థాన్ అణు శాస్త్రవేత్త ఏక్యూ ఖాన్ నడిపిన ప్రపంచ అణు అక్రమ రవాణా సామ్రాజ్యాన్ని కూల్చివేయడంలో కీలకపాత్ర పోషించిన అమెరికా గూఢచార సంస్థ (సీఐఏ) మాజీ అధికారి జేమ్స్ లాలర్, తన కెరీర్‌కు సంబంధించిన ఎన్నో సంచలన విషయాలను బయటపెట్టారు. ఖాన్‌కు 'మర్చంట్ ఆఫ్ డెత్' (మృత్యు వ్యాపారి) అని ఎందుకు పేరు పెట్టాల్సి వచ్చిందో, తనకు 'మ్యాడ్ డాగ్' అనే ముద్దుపేరు ఎలా వచ్చిందో ఆయన ఒక ఇంటర్వ్యూలో వివరించారు. ఏఎన్ఐ వార్తా సంస్థతో మాట్లాడుతూ, ఏక్యూ ఖాన్ నెట్‌వర్క్‌ను బహిర్గతం చేసి, దానిని దెబ్బతీయడంలో తన పాత్రను ఆయన పూసగుచ్చినట్లు తెలిపారు.సీఐఏ కౌంటర్-ప్రొలిఫరేషన్ (అణువ్యాప్తి నిరోధక) విభాగానికి అధిపతిగా పనిచేసిన లాలర్, తొలినాళ్లలో ఏక్యూ ఖాన్ కార్యకలాపాలను అంచనా వేయడంలో తాము నెమ్మదిగా స్పందించామని అంగీకరించారు. "ఖాన్ కేవలం పాకిస్థాన్ కోసమే అణు సామగ్రిని సమకూర్చుకుంటున్నాడని భావించాం. కానీ అతను అంతర్జాతీయంగా అక్రమ వ్యాపారిగా మారతాడని ఊహించలేదు. అందుకే అతనికి 'మర్చంట్ ఆఫ్ డెత్' అని పేరు పెట్టాను" అని లాలర్ గుర్తుచేసుకున్నారు. ఖాన్ నెట్‌వర్క్ అనేక దేశాల అక్రమ అణు కార్యక్రమాలకు సాయం చేస్తోందని తమ పరిశోధనలో తేలిందని ఆయన తెలిపారు. ఇందులో పాకిస్థాన్ ప్రమేయం గురించి ప్రశ్నించగా, "ఏక్యూ ఖాన్ కొందరు పాకిస్థానీ జనరళ్లు, నేతలకు జీతాలిచ్చేవారు. అయితే ఇది కొందరు వ్యక్తులకు సంబంధించింది మాత్రమే, పాకిస్థాన్ అధికారిక విధానం కాదు" అని స్పష్టం చేశారు.అక్రమ అణు వ్యాపారులను ఎదుర్కోవడానికి తాము అనుసరించిన వినూత్న వ్యూహాన్ని లాలర్ వివరించారు. "అణు వ్యాపారాన్ని, వ్యాపారులను ఓడించాలంటే, నేనే ఒక వ్యాపారిగా మారాలని నిర్ణయించుకున్నాను" అని తెలిపారు. ఈ వ్యూహంలో భాగంగా, తామే కొన్ని రహస్య కంపెనీలను సృష్టించి, అణు టెక్నాలజీ సరఫరా చేస్తున్నట్లు నమ్మించామన్నారు. అక్రమ అణు కార్యక్రమాలు నడుపుతున్న దేశాలకు ఉద్దేశపూర్వకంగా లోపభూయిష్టమైన, పనిచేయని పరికరాలను సరఫరా చేసి వారి ప్రయత్నాలను దెబ్బతీశామని చెప్పారు.

సెప్టెంబర్ 11 దాడుల తర్వాత, లిబియా అణు కార్యక్రమంపై ఆందోళనలు పెరిగాయని లాలర్ తెలిపారు. ఆ సమయంలో 'బీబీసీ చైనా' అనే ఓడను అడ్డగించి, అందులో ఉన్న లక్షలాది అణు సంబంధిత పరికరాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఆ సాక్ష్యాలను లిబియా అధికారుల ముందు ఉంచినప్పుడు, గదిలో సూది కిందపడినా శబ్దం వినిపించేంత నిశ్శబ్దం అలుముకుందని ఆయన ఆనాటి ఘటనను గుర్తుచేసుకున్నారు. ఆ తర్వాత గడాఫీ తన అణు కార్యక్రమాన్ని పూర్తిగా రద్దు చేసుకున్నారని, అది తన కెరీర్‌లో అత్యంత సంతృప్తినిచ్చిన క్షణమని పేర్కొన్నారు.ఏక్యూ ఖాన్ నెట్‌వర్క్ ఇరాన్‌కు కూడా అణు సాంకేతికతను అందించింది. సెంట్రిఫ్యూజ్ నమూనాలు, బాలిస్టిక్ క్షిపణి టెక్నాలజీ, చైనాకు చెందిన అణుబాంబు బ్లూప్రింట్‌ను కూడా ఖాన్ ఇరాన్‌కు చేరవేశాడని లాలర్ ఆరోపించారు. ఒకవేళ ఇరాన్‌కు అణ్వస్త్రం లభిస్తే, అది మధ్యప్రాచ్యంలో 'న్యూక్లియర్ మహమ్మారి' ఆవిర్భావానికి దారితీస్తుందని, ఇతర దేశాలు కూడా అణ్వాయుధాల కోసం పోటీపడతాయని హెచ్చరించారు.ఇక తనకు 'మ్యాడ్ డాగ్' అనే పేరు రావడం వెనుక ఉన్న కథను కూడా ఆయన పంచుకున్నారు. ఫ్రాన్స్‌లో పనిచేస్తున్నప్పుడు, ఉదయం జాగింగ్ చేస్తుండగా ఒక జర్మన్ షెపర్డ్ తనపై దాడి చేసిందని, దానితో పోరాడి బయటపడ్డానని తెలిపారు. దానికి రేబిస్ ఉండొచ్చని వైద్యులు చెప్పడంతో, తనకు రేబిస్ వస్తే ఎవరెవరిని కరవాలో ఒక జాబితా రాసుకున్నానని సరదాగా చెప్పారు. ఆ ఘటన తర్వాత తన సహచరులు తనను 'మ్యాడ్ డాగ్' అని పిలవడం మొదలుపెట్టారని అన్నారు.భారత్, అమెరికా మధ్య సంబంధాలు మరింత బలపడాల్సిన అవసరం ఉందని లాలర్ అభిప్రాయపడ్డారు. దక్షిణాసియాలో అణు యుద్ధం జరిగితే విజేతలుండరని, ప్రపంచవ్యాప్తంగా వినాశనం తప్పదని ఆయన హెచ్చరించారు. అణ్వాయుధాల పూర్తి నిర్మూలన సాధ్యం కాకపోయినా, వాటి వ్యాప్తిని నిరోధించడం ద్వారా ప్రమాదాన్ని తగ్గించవచ్చని ఆయన స్పష్టం చేశారు.

కె హెచ్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బి ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి గారి సహకారంతో అయ్యప్ప స్వామి విగ్రహం మరియు 18 పడిమెట్లను, అయ్యప్ప స్వామి భక్తులకు అందజేశారు

సి కె న్యూస్ ఆత్మకూరు ఎం రిపోర్టర్ షేక్ అజీజ్: ఆత్మకూరు (యం) మండలం పల్లేపహాడ్ గ్రామానికి చెందిన అయ్యప్ప స్వామి భక్తులకు కే హెచ్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్%ఉ% బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీ కొప్పుల హారదీప్ రెడ్డి గారి సహకారంతో అయ్యప్ప స్వామి విగ్రహం మరియు 18 పడి మెట్లను అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వి మండల అధ్యక్షులు చుంచు నాగరాజు, పల్లేపహాడ్ బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కాలె మల్లేష్,మండల ప్రధాన కార్యదర్శి గజ్జెల్లి శంకరయ్య,అయ్యప్ప స్వాములు... చెన్నూరు చందు,చెన్నూరు రాజు, ముద్దసాని వంశీ, ఆకుల పర్శరాములు,ఆకుల నవీన్, గోవింద్, గణేష్, గ్రామ సెక్రటరీ జనరల్ కొత్తపల్లి పెంటయ్య, కొత్తపల్లి నర్సయ్య, ఆకుల వెంకయ్య, మాజీ వార్డ్ మెంబెర్స్ వడ్డెబోయిన సుధాకర్, గజ్జెల్లి పర్శరాములు,బీఆరెస్వి మండల సెక్రటరీ జనరల్ గజ్జెల్లి మహేష్, కొత్తపల్లి అశోక్,గజ్జెల్లి కుమార్, గజ్జెల్లి యాదగిరి, గజ్జెల్లి జానీ,లక్కర్స్ రమేష్,కాలే సురేష్, మామిడి గోపాల్, గజ్జెల్లి స్వామి, బోడపాడ్ల మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణి చేసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య.

- ఇల్లందు టౌన్,మండలం కలిపి 72 మంది లబ్ధిధారులకు రూ 22,49000 విలువైన చెక్కులు పంపిణి చేసిన ఎమ్మెల్యే.

సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి (వెంకటేష్),నవంబర్ 23 ,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలందరికీ వైద్యం ఖర్చు భారం కాకూడదని ఉద్దేశంతో ముఖ్యమంత్రి సహాయనిధి పేరిట అందజేస్తున్న సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఇల్లందు టౌన్ మండలంకు చెందిన లబ్ధిదారులకు మండలం టౌన్ అధ్యక్షులు పులి సైదులు దొడ్డ డేనియల్ ఆధ్వర్యంలో క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇల్లందు నియోజకవర్గం శాసనసభ్యులు కోరం కనకయ్య హాజరై లబ్ధిదారులందరికి చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కనకయ్య మాట్లాడుతూ .. రెండు సంవత్సరాల ప్రజా ప్రభుత్వ కాలంలో 8 కోట్ల విలువైన సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఇల్లందు నియోజకవర్గంలో పంపిణి చేసాము అన్నారు. నాటి కాంగ్రెస్ ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి హయంలో పేదల వైద్యం చేయించుకుంటే వారికి ఆర్థికంగా నిలిచేందుకు ఈ చెక్కుల పంపిణి ప్రారంభించారు అని అన్నారు.గత పాలకుల హయంలో రేషన్ కార్డు ఊసే లేదు కాని ప్రజా ప్రభుత్వం లో పేదలందరికి రేషన్ కార్డులు అందించారు.ఈదేశంలో పేదలందరికి అండగా నిలిచే పార్టీ బడుగులకు,బలహీనులకు అసరగా నిలిచే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అర్హులందరికి రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇళ్ళు,ఉచిత బస్సు, ఉచిత విద్యుత్ 500రూ గ్యాస్ పథకాలు అందిస్తున్నారు అని చెప్పారు.

ఈ కార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మన్ బానోత్ రాంబాబు. ఇల్లందు మండలం మాజీ వైస్ ఎంపీపీ మండల రాంమహేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ యదలపల్లి అనసూర్య, నాయకులు పూనెం సురేందర్,తాటి భిక్షం,మూతి కృష్ణ,మడుగు సాంబమూర్తి,చిల్లా శ్రీనివాస్,పోట్ రవి,మార్కెట్ కమిటి డైరెక్టర్ కుంజా వసంతరావు,మాజీ సర్పంచ్లు కల్తి పద్మ,పాయం స్వాతి,పాయం లలిత నాయకురాలు బానోత్ శారద,మోకాళ్ళ వెంకటమ్మ,తాటి రాంబాబు,జోగా శ్రీకాంత్, బొల్లి రామారావు,అరెం కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

నా భూమిపై దౌర్జన్యంగా బుర్ర నరసింహ కబ్జాలో ఉన్నారు దయచేసి విడిపించగలరు- బుర్ర సుశీల.

సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు నవంబర్ 23 .యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని అరూరు గ్రామంలో మీడియా సమావేశంలో.

బుర్ర సుశీల మాట్లాడుతూ నా తల్లిదండ్రుల సంపాదించిన నాపేరు మీద ఉన్నటువంటి సర్వే నెంబరు 746, 747, లో 3 ఎకరాల 20 గుంటలు,భూమి అవసరానికి గ్రామంలో ఉన్నటువంటి బుర్ర నరసింహకు పెద్దల సమక్షంలో అమ్మినాను లక్ష రూపాయలు భయానా తీసుకున్నాను .

అగ్రిమెంటు టైము దాటిన తర్వాత కూడా నాకు మిగతా అమౌంట్ కట్టలేదు.

నేను అతనికి రిజిస్ట్రేషన్ చేయలేదు,ఆయన ఇచ్చిన భయానా లక్ష రూపాయలు రాసుకున్న కాగితము తిరిగి మాజీ సర్పంచ్ జీనుకాల దానయ్య సమక్షంలో ఇచ్చినాను.

నా భూమిపైన బుర్ర నరసింహకు ఎలాంటి అధికారము లేదు, కొన్న భూమికి ఆరు లక్షల రూపాయలు ఇచ్చినానని అబద్ధాలు ఆడుతున్నారు.

దానికి సాక్ష్యము ఆధారము ఉంటే గ్రామపంచాయతీ దగ్గరకి వచ్చి మాట్లాడవలెను, నన్ను అనేక ఇబ్బందులకు

భయభ్రాంతులకు గురి చేస్తున్నారు, ఒకసారి నాపై దాడి కూడా రాయితోటి విసిరి కొట్టడం జరిగింది, ఇంకా అతనే కజ్జాలో ఉన్నారు అక్కడికి వెళ్లితే కొట్టి చంపుతా అంటున్నారు,ఈ విషయంపై పోలీస్ స్టేషన్లో కంప్లైట్ ఇచ్చినాను, ఎస్పీ దగ్గరికి కూడా వెళ్లి ఫిర్యాదు చేసినాను, దీనికి సాక్షాధారము నా దగ్గర ఉన్నాయి దయచేసి పై అధికారులు రెవెన్యూ సిబ్బంది పోలీస్ సిబ్బంది నా సొంత భూమి నాకు వచ్చే విధంగా చేయాలని అధికారులను కోరుతూ మాట్లాడినారు.

ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు...

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),నవంబర్ 23,అశ్వాపురంలో ఎస్ కే టి పంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ చీరల పంపిణీ పథకం కార్యక్రమం లో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ "అందరి ఆశీస్సుల వలన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది రేవంత్ రెడ్డి . ముఖ్యమంత్రి అయ్యారు పార్లమెంట్ ఎన్నికల్లో కూడా ఈ నియోజకవర్గాల నుంచి 50000 ఓట్ల మెజార్టీ ఇచ్చారు. మీరు ఎన్నుకున్న మీ ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇవాళ బ్రహ్మాండమైన పాలన చేస్తున్నారు. మహిళలు అంటే కాంగ్రెస్ పార్టీకి గాని, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎంత మమకారమో, అభిమానమో మీకు తెలియనిది కాదు. మహిళా సాధికారత కోసం పనిచేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని చెపుతూ ముఖ్య మంత్రిగా అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేసిన కొద్ది గంటల్లోనే మహిళలకోసం ఆర్టీసీ బస్సు ఉచిత బస్సు పథకం అమలు చేశారన్నారు. మహిళలనే ఇంటి యజమానులుగా చేయాలనే ఉద్దేశ్యంతోనే ఇందిరమ్మ ఇళ్లు వారి పేరునే ఇస్తున్నామని పేర్కొన్నారు. మహిళలకు ఎన్నో పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ఇప్పుడు ప్రతి మహిళకు అందేలాగా ఇందిరమ్మ చీరల పంపిణీ పథకం అమలుజేస్తున్నారు. ఇది ప్రజలు, ముఖ్యంగా మహిళలు గమనించాలని శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మాట్లాడారు. 18 ఏండ్లు నిండిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీర ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య, సీనియర్ నాయకులు గాదే కేశవరెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఓరుగంటి రమేష్ బాబు, తూము వీర రాఘవులు, మట్టా వీరభద్ర రెడ్డి, ఆవుల రవి, బట్టా సత్య నారాయణ, బచ్చు వెంకటరమణ, బరాజు సంపత్, ఎనిక రవి, భూరెడ్డి వెంకటరెడ్డి, చంచల రాము, కాకా అశోక్, చుంచు ఏకాంబరం, వేముల విజయ్, మాదినేని రాంబాబు, సోడే వెంకటేశ్వర్లు, పద్దం నరసింహారావు, మచ్చ నరసింహారావు, తోట మల్లయ్య, సామ కృష్ణారెడ్డి, సబ్బా చిన్న వీరయ్య, గొల్లపల్లి నరేష్, కోలా శశికాంత్, కుంజా జాను, పోడుతూరి రాంబాబు, భూక్య కాళిదాసు, కన్నబోయిన నాగరాజు, మేకల అంజిబాబు మరియు అధికారులు ఏడిఓ తాతారావు , ఎంపీ ఓ ముత్యాలరావు , ఏపీఎం జ్యోతి , స్పెషల్ ఆఫీసర్ నాగార్జున , వెలుగు మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కుంజా సునీత, డిప్యూటీ తాసిల్దార్ అనూష, పోలీస్ ఇన్స్పెక్టర్ అశోక్ రెడ్డి ఇతర గ్రామపంచాయతీ సెక్రటరీలు మరియు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జమాతే ఇస్లామి హింద్ దేశవ్యాప్త ఉద్యమం...

ఆదర్శ పొరుగు, ఆదర్శ సమాజం. పది రోజుల ఉద్యమం...

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్), నవంబర్ 23, దేశ వ్యాప్తంగా జమాతే ఇస్లామి హింద్ పది రోజుల ఉద్యమం మన చుట్టూ ఉన్న వారితో మంచితనం తో వ్యవహరించాలని, అదే నిజమయిన దైవ భక్తి అని చాటి చెబుతూ, సాటి మానవులతో సద్భావన తో మెలిగేలా చేయడమే ఉద్యమం లక్ష్యం అని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా రుద్రంపూర్, రామవరం అధ్యక్షుడు అబ్దుల్ మాజిద్ రబ్బానీ, సభ్యులు అబ్దుల్ బాసిత్, రహ్మతుల్లాహ్ హుస్సేనీ, అజ్మత్, మదార్, తెలిపారు. మానవులందరి సృష్టి కర్త ఒక్కడే అని, మానవులంతా ఆయన దాసులని, వారికి ఎలాంటి కష్టం నష్టం వాటిల్లకుండా చూడాలి అని ఖురాన్ బోధనలను సర్వ వ్యాప్తి చేస్తూ, సమాజం లో మానవుల మధ్య సత్ సంబంధాలు కలిగి ఉండేలా ప్రేరేపించడం, కులమతాలకు అతీతంగా ఒకరి పండుగలు పర్వదినాలను

మరోకరు గౌరవించు కుంటూ, పరస్పరం సహాయసహకారాలు అందించేలా కృషి చేయడం ఈ ఉద్యమం యొక్క ప్రధాన ఉద్దేశం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జమాత్ సభ్యులు వివిధ పత్రికల బాధ్యులు పాలుగోన్నారు.

మాగి ముఖేష్‌కు ఘన సన్మానం...

- స్వీరోస్ ఆధ్వర్యంలో నాగులవంచ జూనియర్ కళాశాల అధ్యాపకుల సత్కారం...
- సేవా భావంతో ముందుకు సాగుతున్న మాగి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మాగి ముఖేష్...
- సమాజ సేవకు గుర్తింపుగా ప్రత్యేక కార్యక్రమం...

సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.మధిర స్వీరోస్ ఆధ్వర్యంలో నాగులవంచ జూనియర్ కళాశాల అధ్యాపకులు.మాగి ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాగి ముఖేష్‌కు ఘన సన్మానం చేశారు. సమాజ సేవ పట్ల అంకితభావంతో ముందుకు సాగుతూ పేద విద్యార్థుల విద్యాభివృద్ధి, అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు అండగా నిలుస్తూ అనేక కార్యక్రమాలు చేపడుతున్నందుకు గుర్తింపుగా ఈ సత్కారం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ,మాగి ముఖేష్ సేవా కార్యక్రమాలు యువతకు ఆదర్శంగా నిలుస్తున్నాయని, ఆయన సహకారంతో అనేక కుటుంబాలు వెలుగు చూశాయని పేర్కొన్నారు. మధిర నియోజకవర్గం స్వీరోస్ అధ్యక్షులు శాంపొంగు శ్యామ్ సుందర్ ప్రతినిధులు మాగి ముఖేష్‌ను అభినందిస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, స్వీరోస్ సభ్యులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

సత్య సాయి బాబా జయంతి వేడుకలు,పూలమాల వేసిన, ఎమ్మార్వో శివ ప్రసాద్

నవంబర్ 23 (సీ కే న్యూస్) చేగుంట :చేగుంట మండల కేంద్రంలో ఆదివారం నాడు ఎమ్మార్వో శివ ప్రసాద్ ఆధ్వర్యంలో, భారతీయ ఆధ్యాత్మికవేత్త. గురువు, వేదాంతి,భగవంతుని అవతారం'
పుట్టపర్తి శ్రీ సత్య సాయిబాబా
జన్మదిన వేడుకలు నిర్వహించారు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు, ఈ కార్యక్రమంలో, చేగుంట మండల్ ఎమ్మార్వో శివప్రసాద్, మండల్ సిబ్బంది, జిపీఓ పోచయ్య,పరశురామ్, శ్రీకాంత్,రికార్డు అసిస్టెంట్ గాంధీ రాజ్, వీఆర్ఏ రాజు, యాట పోచయ్య, పాల్గొన్నారు,

ఇందిరమ్మ చీరలను పరిశీలించిన,కలెక్టర్ రాహుల్ రాజ్

- చేగుంట మండల్ వివిధ గ్రామాల లో ఇందిరమ్మ చీరాల పంపిణీ

నవంబర్ 23 (సీ కే న్యూస్) చేగుంట/ఇందిరా మహిళా శక్తి
తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ, చారిత్మకంగా చేపట్టిన, కోటి మంది మహిళల ఆత్మగౌరవంతో ఉండేలా నాణ్యమైన చీరలను అందించేందుకు
ఈ శనివారం నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మంత్రివర్గం రాష్ట్ర ప్రభుత్వం, భారీగా కార్యక్రమాన్ని ప్రారంభించింది.
మహిళల గౌరవం, శక్తివంతత, వారి సామాజిక స్థాయిని పెంచే దిశగా ఆదివారం నాడు చేగుంట మండలలో చేగుంట ఎమ్మార్వో మరియు ఎంపీడీవో ఆధ్వర్యంలో చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ తో కలిసి ఇందిరమ్మ చీరాలు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు శ్రీనివాస్, ఎస్సీ సెల్ అధ్యక్షులు స్టాలిన్ నర్సింలు, యువ నాయకులు సంద్రుగు శ్రీకాంత్, పాక్స్ చైర్మెన్ అయిత రఘు రాములు, యువ నాయకుడు సంద్రుగు శ్రీకాంత్, పుర ఆగం, మహిళ నాయకురాలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

జగన్నాధపురంలో గ్రామంలో ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.
ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కబిఆదేశాలమేరకు చింతకాని మండలం జగన్నాధపురం గ్రామంలో ఇందిరమ్మ చీరలుపంపిణీ కార్యక్రమం...

18 సంవత్సరాలు దాటిన అక్క,చెల్లెమ్మలకు ఇందిరమ్మ చీర లను పంపిణీ చేసిన చింతకాని మండల కాంగ్రెస్ నాయకులు

తెలంగాణ ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన ప్రజారంజక కార్యక్రమంలో భాగంగా జగన్నాధపురం గ్రామంలో ప్రతి అక్క, చెల్లెమ్మలకు కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ చీర లను పంచి పెట్టడం జరిగింది

ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు %డ% మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ప్రజాపాలనలో రాష్ట్రంలోని సుమారు కోటి మంది మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించింది అన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 27 వేల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణమే కాకుండా వాటికి యజమానులను చేయడం, అమ్మ ఆదర్శ పాఠశాల నిర్వహణను అప్పగించడం, మహిళా సంఘాలకు పెట్రోల్ బంకులు, సోలార్ విద్యుత్ ప్లాంట్లు అప్పగించడం వంటి చర్యల అనేక కార్యక్రమాల ద్వారా వారిని ఆర్థికంగా ముందుకు తీసుకెళ్తుంది అన్నారు .అలాగే చీరల పంపిణీని ఒక పండుగ వాతావరణంలో జరుపుకోవాలన్నది ప్రజా ప్రభుత్వ విధానం అని అన్నారు .2034 నాటికి కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుంది అని అన్నారు.అలాగే ఆడబిడ్డ ఆర్థికంగా బలపడితే కుటుంబాల్లో సమస్యలకు పరిష్కారం లభిస్తుంది అని అన్నారు.కుల గణన సర్వే సందర్భంగా ఆధార్ నంబర్ నమోదు చేసుకుని ఎక్కడా తప్పులు లేకుండా ప్రతి ఆడబిడ్డకు చీరలు ఇవ్వడం జరిగింది అని అన్నారు.

ఈ సందర్భంగా.. కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ..మహిళలు సంతోష ఆనందోత్సవంతో .. కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ.. మళ్ళీ రావాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో.. మత్కేపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బందెల నాగార్జున, చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు తోటకూరి ప్రగతి,కాంగ్రెస్ నాయకులు తోటకూరి హరీష్, మండేపూడి కిషన్ రావు, తాళ్లూరి రమేష్, మధిర సోషల్ మీడియా కోఆర్డినేటర్ అనిల్ కుమార్ వేర్పుల, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మెట్టెల కృష్ణ, బీసీ సెల్ నాయకులు వజ్రాల వెంకటేశ్వర్లు, గ్రామ శాఖ అధ్యక్షులుఅరువురి వెంకటేశ్వర్లు,గ్రామ దీపిక కాశీమల గీత, గ్రామ పెద్దలు,మహిళాలు తదితరులు. పాల్గొన్నారు.

తల్లాడ సర్పంచ్ బరిలో కాంగ్రెస్ నాయకుడు రాయల రాము..

తల్లాడ నవంబర్ 23 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్
తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ బరిలో తల్లాడ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయల రాము పోటీ చేయనున్నారు. తల్లాడ జనరల్ స్థానానికి కేటాయించడంతో ఆయన తల్లాడ సర్పంచ్ సీటుపై పోటీ చేసేందుకు ఆసక్తి చూపుతున్నాడు. తల్లాడ పంచాయతీలో అందరికీ సుపరిచితుడుగా, సౌమ్యుడుగా పేరుగాంచిన ఆయన ఎన్నికల్లో పోటీ చేసేందుకు తన వ్యూహాన్ని సిద్ధం చేసుకుంటున్నాడు. పంచాయతీ పరిధిలో అన్ని వర్గాల ప్రజలతో ఆయనకు తత్వ సంబంధాలు ఉండటంతో పోటీ చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ప్రస్తుత సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ గెలుపు కోసం తల్లాడ పట్టణంలో కాంగ్రెస్ పార్టీకి మంచి ఊపు తీసుకొచ్చాడు. ఆనాడు భారీగా ప్రజలను, కాంగ్రెస్ కార్యకర్తలు తరలించి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ముఖ్య అనుచరుడుగా పని చేశారు.

జాతీయ సాంస్కృతిక మహాసభలకు హాజరైన ప్రముఖ కవి సేవ రత్న డాక్టర్ కందుల సుధాకర్

సి కె న్యూస్ ప్రతినిధి:విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రం లో జరిగిన జాతీయ సాంస్కృతిక సభకు ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం కు చెందిన ప్రముఖ కవి సేవారత్న అవార్డు గ్రహీత కందుల సుధాకర్ పాల్గొని శ్రమజీవులు అనే శీర్షిక కవితను తెలుగు భాష యొక్క గొప్పతనాన్ని చాటి చెప్పరు ఈ కవితకు గాను ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ గౌరవ పురస్కారం అందజేశారు ఈ జాతీయ కవి సమ్మేళనంలో ఖమ్మం జిల్లా తరపున ప్రాతినిధ్యం వహించడం తనకు చాలా సంతోషంగా ఉందని గ్రామ ప్రజలు అభిమానులు అభినందనలు తెలియజేశారు

చిన్నారి ప్రిన్సీని ఆశీర్వదించిన మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు ...

గ్రామంలో ఘనంగా జరిగిన ప్రిన్సీ 2 వ జన్మదిన వేడుకలు ...

తల్లాడ నవంబర్ 23, సీకే న్యూస్ .ప్రతినిధి విజయ్..తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామంలో బీసీ యువ నాయకులు కళ్లెం గోపాలరావు విజయలక్ష్మి దంపతుల కుమార్తె చిన్నారి శాన్విత (ప్రిన్సీ) 2 వ జన్మదిన వేడుకలు అన్నారుగూడెం గ్రామంలో వారి స్వగృహంలో ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావును కుటుంబ సభ్యులు ఆహ్వానించగా ఆయన కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని అక్షింతలు వేసి దీవించారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉన్నతమైన విద్యనభ్యసించి ఉన్నత స్థితిలో జీవించాలని తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించి ఆశీర్వదించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గోపాలరావు నాకు చిరకాల మిత్రుడని ఆయన చేసే ప్రతి కార్యక్రమానికి నన్ను ఆప్యాయంగా ఆహ్వానిస్తాడని ఆయనకు నాపై ఉన్న అభిమానాన్ని నేనె ప్పుడు మరచిపోలేనని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు.

ఈ కార్యక్రమంలో ఆయన వెంట బీసీ గౌడ సంఘ సీనియర్ నాయకులు బొమ్మగాని రామనాథం,పగిడి ప్రత్తి శ్రీను,మాగం వెంకటేశ్వర్లు, రాచబంటి వంశీ, పిచ్చయ్య, నాగేశ్వరరావు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు

మహిళలు ఆర్థికంగా పరిపుష్టి సాధించడమే ప్రభుత్వ లక్ష్యం.....

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క మహిళలకు ఇందిరమ్మ చీర పంపిణీ
- కోటి మంది మహిళలకు కోటి చీరల పంపిణీ
- బైపాస్ రోడ్డు లోని టీసీవి రెడ్డి ఫంక్షన్ హాల్ లో పాలేరు నియోజకవర్గం లోని మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్

సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, నవంబర్- 24

మహిళలు ఆర్థికంగా బలోపేతం అయితే కుటుంబాలు బాగు పడతాయని, మహిళల ఉన్నతికి పటిష్ట కార్యాచరణ చేపట్టామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.

ఖమ్మం రూరల్ మండలం బైపాస రోడ్ లో టిసీవి రెడ్డి ఫంక్షన్ హాల్ లో పాలేరు నియోజకవర్గం నాలుగు మండలాల సహాయ సంఘాల మహిళలకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయం ఇన్ చార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని మొదటి విడత గ్రామీణ ప్రాంతాలలో ప్రారంభించామని తెలిపారు. 18 సంవత్సరాల నిండిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీర అందించాలని లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ చీరలు పంపిణీ కార్యక్రమం చేపట్టిందని, ప్రతి ఒక్కరికి చీర తప్పకుండా అందించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.

ప్రభుత్వం తరపున ఇందిరమ్మ చీరలు ఇంటింటికి వెళ్లి అందజేయాలని అన్నారు. గ్రామాల్లో అర్హులైన అందరికి తప్పకుండా చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టాలని, ఏలాంటి లోటుపాట్లకు తావు ఇవ్వవద్దని స్పష్టం చేశారు.

పెట్రోల్ పంపు, సోలార్ విద్యుత్ ప్లాంట్, ఆర్టీసీకి అద్దె బస్సుల ఏర్పాటు, ప్రభుత్వ కార్యాలయాల్లో ఇందిరమ్మ క్యాంటీన్ల ఏర్పాటు వంటి అనేక వ్యాపార అవకాశాలను మహిళా సంఘాలకు ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. మహిళల చేతిలో డబ్బులు ఉంటే కుటుంబ వ్యవస్థ బాగుపడుతుందని ప్రభుత్వం బలంగా విశ్వసిస్తుందని అన్నారు.

జిల్లాకు ఇప్పటివరకు నియోజకవర్గాల వారిగా, మండలాల వారిగా, గ్రామాల వారిగా ఉన్న ప్రత్యేక అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు జిల్లా, మండల, గ్రామ మహిళా సమాఖ్యలు, సెర్ప్ సిబ్బందిని సమన్వయం చేసుకొని చీరల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా చేపట్టాలని సూచించారు.

పాలేరు నియోజకవర్గంలోని నాలుగు మండలాలలో అర్హులైన మహిళలు మొత్తం 53 వేల మందికి చీరెలు పంపిణీ సజావుగా జరిగే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు ఆఫీస్ ఇన్ చార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా ప్రభుత్వం రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న వివరించారు. స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా కోటి మంది మహిళలకు కోటి చీరలు పంపిణీ చేయాలనే ఉద్దేశ్యంతో మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, అర్హులైన మహిళలందరికీ ఇందిరా మహిళా శక్తి చీరలు అందజేస్తామని తెలిపారు.

పండగ వాతావరణం లో పాలేరు నియోజకవర్గం లో చీరల పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం సంతోషంగా ఉందని తెలిపారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ పాలేరు నియోజకవర్గం లో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు. ప్రభుత్వం మహిళల ఆర్థిక పురోగతికి తోడ్పుతుందని తెలిపారు.

ఒక అన్న చెల్లెకు అందించే కానుకగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి అర్హులైన ప్రతి మహిళలకు చీరలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.

ప్రజా ప్రభుత్వం రాబోవు కాలంలో మహిళల సంక్షేమం మరియు అభివృద్ధికై అధిక ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ సన్యాసయ్య, మద్దులపల్లి మార్కెట్ కమిటి చైర్మన్ హరినాథ్ బాబు, తహసీల్దార్లు రాంప్రసాద్, విల్సన్, వెంకటేశ్వర్లు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ నాయకులు.

సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి :ఖమ్మంజిల్లాడీసీసీఅధ్యక్షుడిగా నూతన అధ్యక్షున్ని ఎన్నుకున్న సందర్భం గానూతిసత్యనారాయణనిమధిరఅమ్మఫౌండేషన్ చైర్మన్ మల్లునందినివిక్రమార్క ఆధ్వర్యంలోశుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలోచింతకానికాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి కూరపాటికిషోర్,జిల్లా కాంగ్రెస్ నాయకులు కిలారి మనోహర్,ప్రొద్దుటూరు గ్రామ శాఖఅధ్యక్షుడుబ్రహ్మ చారి తదితరులు పాల్గొనడం జరిగింది.

తేజావత్ లక్ష్మాకు నివాళులర్పించిన గ్రానైట్ ట్రేడర్స్ అసోసియేషన్ ప్రతినిధులు..

తల్లాడ, నవంబర్ 23 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:ఆర్కే గ్రానైట్ అధినేత తేజావత్ లక్ష్మా ఇటీవల మృతి చెందారు. ఆదివారం ఆయన దశదిన కర్మ ఖమ్మం శ్రీనివాస్ నగర్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం గ్రానైట్ ట్రేడర్స్ అండ్ మార్కర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ కిషన్, ఉపాధ్యక్షులు షేక్. నజీర్ పాషా హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేసి వారిని పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని అభయనిచ్చారు. నివాళులర్పించిన వారిలో ఈసీ మెంబర్లు శ్రీకాంత్, దిలీప్, అంజి తదితరులు ఉన్నారు.

వనజీవి సినిమాలో తల్లాడ యువకులకు అవకాశం

తల్లాడ నవంబర్ 23 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్: పర్యావరణ హితం కోసం జీవితాన్ని అంకితం చేసిన పద్మశ్రీ వనజీవి రామయ్య సినిమాలో నటించే అవకాశం తల్లాడ మండల యువకులను వరించింది.వనజీవి రామయ్య బయోపిక్ కథాంశంతో ప్రకృతి పరిరక్షణ ఫిలిమ్స్ పతాకంపై ప్రముఖ సినీ హీరో బ్రహ్మాజీ,నటి నాగమణి హీరో, హీరోయిన్లుగా దర్శకుడు వేముగంటి,నిర్మాత లింగంపల్లి చంద్రశేఖర్, సంగీత దర్శకుడు బల్లేపల్లి మోహన్, కెమెరామెన్ రమణ,గార్ల రాంబాబు సారధ్యంలో వనజీవి రామయ్య సినిమాను నిర్మిస్తున్నారు.విస్తృత్తంగా మొక్కలు నాటి వాటి సంరక్షణ కోసం కృషి చేస్తూ వనజీవి రామయ్య ఆశయ సాధనలో మేము సైతమంటూ.. ముందుండే తల్లాడ మండలం అన్నారుగూడెంకు చెందిన దాసరి పద్మ స్మారక యువజన సమాఖ్య, మల్లవరం కు చెందిన దాసరి వీరభద్రరావు యూత్ క్లబ్ సభ్యులకు వనజీవి రామయ్య సినిమాలో నటించే అవకాశాన్ని దర్శకుడు వేముగంటి,నిర్మాత చంద్రశేఖర్ కల్పించారు.ఖమ్మం నగరంలోని నేచర్ వ్యాలీ లో జరిగిన సినిమా షూటింగ్ లో భాగంగా పర్యావరణ పరిరక్షణ అవగాహన ర్యాలీ, వనజీవి రామయ్య కు కలెక్టర్ ద్విచక్ర వాహనాన్నిబహుకరించే సన్నివేశాలను వీరితో చిత్రీకరించారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న వనజీవి రామయ్య సినిమాలో నటించే అవకాశం కల్పించిన దర్శక, నిర్మాతలకు దాసరి పద్మ స్మారక యువజన సమాఖ్య, దాసరి వీరభద్రరావు యూత్ క్లబ్ అధ్యక్షులు గుమ్మా నరేష్, దుగ్గిదేవర అజయ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

ఎం.వెంకటాయపాలెంలో కాంగ్రెస్‌కు కొత్త ఊపు

- తుంబూరు దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో 50 కుటుంబాల చేరిక

సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం రూరల్ : పాలేరు నియోజకవర్గం ఖమ్మం రూరల్ మండలం ఎం. వెంకటాయపాలెం గ్రామంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో పలు పార్టీలకు చెందిన 50 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్ తంబూరు దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి.
చేరిక సభలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు, రూరల్ మండల అధ్యక్షుడు కళ్లెం వెంకటరెడ్డి, అజ్మీర అశోక్ నాయక్, కందుకూరి వెంకట్ నారాయణ, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, నాగమణి, బేతంపూడి రాయుడు, నాగండ్ల ఉపేందర్, కొమ్ము వెంకన్న, కొమ్ము నాగయ్య, వడ్లమూడి భాస్కర్, మద్దెల నాగయ్య, బేతంపూడి మధు, రామగిరి సత్యం, పడియాల వెంకట్ నారాయణ, జంపయ్య, రాజు, సుందర్ రావుతో పాటు స్థానిక నాయకులు, కార్యకర్తల పాల్గొన్నారు.

సిపిఐ సీనియర్ సభ్యురాలు సుగుణమ్మ దశ దిన కర్మలో పాల్గొన్న సిపిఐ నాయకులు

సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన నాగులంచ గ్రామానికి గ్రామ భారత కమ్యూనిస్టు పార్టీ సీనియర్ సభ్యురాలు, తెలంగాణ సాయుధ పోరాట
యోధురాలు వంకాయలపాటి సుగుణమ్మ దశ దిన కర్మలో సిపిఐ నాయకులు పాల్గొని ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి మాట్లాడుతూ నాగులవంచ గ్రామానికి చెందిన సుగుణమ్మ భర్త వంకాయలపాటి సీతయ్య సుదీర్ఘ కాలం కమ్యూనిస్టు పార్టీ నాయకునిగా పనిచేశారని,తుది శ్వాస వరకు కమ్యూనిస్టు పార్టీ సభ్యురాలిగా సుగుణమ్మ కొనసాగారని, జాతీయ మహిళా సమాఖ్య ఖమ్మం జిల్లా నాయకురాలిగా రెండు దశాబ్దాల కాలం పాటు వివిధ హోదాలలో పని చేశారన్నారు.. ఆమె కుమారుడు వంకాయలపాటి సత్యనారాయణ సిపిఐ నుంచి ఎంపిటిసిగా పనిచేశారని, నిబద్ధత కలిగిన కమ్యూనిస్టును కోల్పోయామని అయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోసిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొండపర్తి గోవిందరావు, ఏపూరి రవీంద్రబాబు, కూచిపూడి రవి, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు,మండల కాంగ్రెస్ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వర్లు,సీపీఐ మండల నాయకులు గుడిపుడి మాధవరావు, బైరబోయిన హనుమంతరావు, తుళ్లూరు ప్రసాద్, తాళ్లూరి యాదగిరి, బిఆర్ఎస్ నాయకులు మంకెన రమేష్, నెల్లూరి రమేష్, చిలువేరు సైదులు తదితరులు ఉన్నారు.

లోగో డిజైన్ ఫైనల్లో గెలుపొందిన మెదక్ జిల్లా వాసి

- గవర్నర్ చేతుల మీదుగా అవార్డు బహుమతి స్వీకర



నవంబర్ 23 (సీ కే న్యూస్) చేగుంట :మాసాయిపేట మండలం రామంతపూర్ తండాకు చెందిన గోపినాయక్ తెలంగాణ రాజ్ భవన్ ఆధ్వర్యంలో జరుగుతున్నా తెలంగాణ – నార్త్ ఈస్ట్ ఇండియా కనెక్ట్ (8 రాష్ట్రాలు) ప్రోగ్రామ్ 20– 27 నవంబర్, 2025 నకు సంబందించిన లోగో డిజైన్ చేసినందుకు గాను 22 నవంబర్ రోజున, గౌరవ తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శ్రీ జీష్ణు దేవ్ వర్మ చేతులమీదుగా కాంపిటీషన్ లో గోపి నాయక్ (మూడ్ ఫకీరా) లోగో డిజైన్ ఫైనల్ అయినందుకు , వారు రాజ్ భవన్ ద్వారా సర్టిఫికెట్, పారితోషికం అందుకోవడం జరిగింది. గోపి నాయక్ మా రామంతాపూర్ తాండ వాసి అయినందుకు చాలా గర్వపడుతున్నాము గ్రామస్తులు తెలిపారు.

ప్రతి విద్యార్థి ఆదర్శంగా నిలిచే స్థాయికి ఎదగాలి....

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- మనం ఎంచుకున్న రంగాలలో నిష్ణాతులవ్వాలి
- వైఫల్యాల నుంచి పాఠాలు నేర్చుకుంటే విజయం సాధ్యం
- ఎస్ఆర్ అండ్ బిజిఎన్ఆర్ కళాశాల ఆడిటోరియంలో నిర్వహించిన ఎన్.సి.సి. డే వేడుకలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, నవంబర్ -24: జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకుని, ఇతరులకు ఆదర్శంగా నిలిచేలా ప్రతి విద్యార్థి ఎదగాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.
ఎస్ఆర్ %డ% బిజిఎన్ఆర్ కళాశాల ఆడిటోరియంలో ఆదివారం నిర్వహించిన ఎన్.సి.సి. డే వేడుకలలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఎన్.సి.సి. డే వేడుకలలో పాల్గొని అద్భుతంగా నృత్య ప్రదర్శనలు చేసిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. 20 లక్షలకు పైగా యువత సభ్యత్వంతో ఎన్.సి.సి. సంస్థ పని చేస్తుందని, ఇందులో భాగస్వామ్యం కావడం విద్యార్థుల అదృష్టమని అన్నారు.
క్రమశిక్షణ, దేశం గొప్పతనం, దేశానికి మనం ఎలా ఉపయోగపడాలి అనే భావన విద్యార్థులలో ఎన్.సి.సి. ప్రేరేపిస్తుందని, జీవితం ఉత్తమంగా గడిపేందుకు అవసరమైన జీవన నైపుణ్యాలు ఎన్.సి.సి. సంస్థ విద్యార్థులకు నేర్పిస్తుందని అన్నారు.
విజయం కోసం మాత్రమే పని చేస్తే మంచి ఫలితాలు రావాలని, మనం చేసే ప్రతి పని అద్భుతంగా చేసినప్పుడు ఆటోమేటిక్ గా విజయవంతం అవుతామని అన్నారు. మనం చేసే ప్రతి పనిలో 100 శాతం మనం ఎఫర్ట్ పెట్టాలని అన్నారు.
వైఫల్యాలు లేకుండా గొప్ప స్థానానికి ఎదిగిన వ్యక్తులు మనకు సమాజంలో ఎవరూ కనబడరని, వైఫల్యాల నుంచి నేర్చుకున్న పాఠాలు సరి చేసుకుంటూ పని చేస్తే విజయం సాధిస్తామని అన్నారు. ప్రతి ఒక్కరూ ఒక నిర్దిష్ట లక్ష్యాన్ని పెట్టుకొని, దానిని సాధించే దిశగా కృషి చేయాలని అన్నారు.
2047 నాటికి అభివృద్ధి చెందిన భారత దేశంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం వికసిత్ భారత్ కార్యక్రమం చేపట్టిందని, యువత తమ వద్ద అందుబాటులో ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకుంటే గొప్ప ఫలితాలు సాధిస్తారని కలెక్టర్ తెలిపారు.
చిన్నతనం నుంచి ఒక మంచి ఐఏఎస్ కావాలని తన లక్ష్యాన్ని 5వ అటెంప్ట్ లో సాధించానని, నాలుగు సార్లు వైఫల్యం చెందిన నిరుత్సాహ పడకుండా చేసిన తప్పులను సరి చేసుకుంటూ లక్ష్యం వైపు ప్రయాణం కొనసాగించడం వల్లే ఆల్ ఇండియా టాపర్ వన్ గా సివిల్స్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించానని అన్నారు.
వైఫల్యంతో జీవితం ముగిసిపోదని, ప్రతి వైఫల్యం నుంచి పాఠాలు నేర్చుకుంటూ మన నైపుణ్యాలను ఇంప్రూవ్ చేసుకుంటూ పనిచేస్తే మంచి విజయం సాధిస్తామని అన్నారు. మనం ఎంచుకున్న రంగంలో నిష్ణాతులుగా తయారు కావాలని , తల్లి దండ్రుల ఆశలను నెరవేర్చే దిశగా ముందుకు సాగాలని అన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి జీవితంలో ఇతరులకు ఆదర్శంగా నిలిచే స్థాయికి ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. అంతకుముందు విద్యార్థులు చేసిన సామాజిక ప్రదర్శనలు అందరిని ఆలోచనలు తట్టిలేపాయి. దేశభక్తి గీతాలతో చేసిన పలు రకాల నృతాలు ఆకట్టుకున్నాయి.
ఈ కార్యక్రమంలో ఎన్.సి.సి. కమాండెంట్ నవీన్ యాదవ్, ఎస్.కె. భద్ర, పలు విద్యాసంస్థ నిర్వాహకులు రవిమారుతి, పార్వతీ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణ పితృకర్మల భవనము ప్రారంభోత్సవంలో కొణతాల

అనకాపల్లి, సి కే న్యూస్ పట్టణం లోని శారద నది ఘాట్ వద్ద అనకాపల్లి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్మింపబడిన పితృకర్మల భవనమునకు ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ మంత్రి, శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ. బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు కొణతాల రామకృష్ణ ని పూర్ణ కుంభంతో, మంగళ వాయిద్యాలతో స్వాగతం పలికారు. అనంతరం కొణతాల పితృకర్మల భవనమును ప్రారంభోత్సవం చేసి వారు ఏర్పాటు చేసిన సభలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి కార్యరూపం దాల్చడానికి దోహదపడ్డ వంటి గంటి రవికి, శ్రీకాంత్, ఇతర సోదలందరికీ అభినందనలు తెలియజేశారు. ఒక వ్యక్తిగా తలుచుకుంటే జరగనున్నటువంటిది ఏమీ ఉండదు అని, జేబులో ఒక రూపాయి లేకుండా మొదలు పెట్టి పితృకర్మల కార్యక్రమాలు చేయడానికి చక్కటి ఆలోచనతో ఎక్కడెక్కడో చేసుకోవాల్సిన అవసరం లేకుండా అన్ని ఒకచోటే చేసుకొని విధంగా, అందరి సహాయ సహకారాలతో కార్యక్రమం చేపట్టడం మీ అందరి గొప్పతనం అని కొనియాడారు. భారతదేశం మనం అంత మైపోయిన, దోపిడీ గురైపోయిన ప్రపంచంలోకెల్లా ఆఖరి స్థానంలో వెళ్లిపోయిన మళ్లీ నాలుగవ అతిపెద్ద ఆర్థిక నాలుగవ దేశంగా తిరిగి వచ్చామంటే దానికి కారణం ఒకరకంగా ఈ సంస్కృతి, ఈ సంస్కారాన్ని కాపాడుకోవడం వల్ల జరుగుతుందని అన్నారు. మన సంస్కృతం, వేదాలు ఈ భూమిలో ఉన్నవి అన్నారు. ఈరోజు వేదం ప్రతి విద్యార్థి నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వేదం లోనే సంస్కారం, సంస్కృతి ఉందని, వేదం లో ప్రతిష్టమైన విద్యా వ్యవస్థ ఉందని, అవన్నీ ఉన్నాయి కాబట్టి ఈరోజు అగ్రస్థానానికి రాగలుగుతున్నామని అన్నారు. నేనైతే భారతరత్న పీవీ నరసింహారావు తో పనిచేయడం అనేది నా అదృష్టంగా భావిస్తున్నాను అని, తనొక మహానుభావుడని, అటువంటి వ్యక్తిని నా జన్మలో ఎప్పుడో చూడలేదని, అటువంటి వ్యక్తి మళ్ళీ రారు కూడా అన్నారు. ఆయన పలు భాషల్లో అపారమైన ప్రావీణ్యంతో, ఆయన చైర్మన్ గా ఉన్న కమిటీలో నేను కన్వీనర్ గా ఉండడం నా అదృష్టమని అని అన్నారు. అలాగే భారతరత్న వాజ్ పాయ్ లాంటి వారితో పని చేసే అవకాశం నాకు రావడం ఎంతో గర్వంగా వ్యక్తం చేస్తానని అన్నారు. ఈ రోజు మన సంస్కృతిని, వేదాలు కాపాడు కోవడం కోసం అవసరం ఎంతైనా ఉందని, వేదాలు కాపాడే బాధ్యత మీ అందరిలో ఉందని, ఇలా చేయడం వల్ల ప్రపంచంలో నెంబర్ వన్ స్థానాల్లో మన దేశం ఉంటుందని, అలాగే ప్రపంచంలో అత్యంత గర్వింపబడ్డ దేశం ఏదంటే మన భరతఖండం అన్నారు. ప్రపంచంలో మేధాశక్తి అంతా మన భారత దేశంలో ఉందని అందువల్లే ప్రపంచ దేశాల్లో మన భారతీయులందరూ పనిచేస్తున్నారని అన్నారు. బ్రాహ్మణ సేవా సంఘానికి మంచి ప్రాధాన్యం ఉన్న ప్రాంతంలో బ్రాహ్మణ కళ్యాణ మండపానికి నిమిత్తం చింతామణి ఇచ్చిన 27 సెంట్లు కేటాయించామని, అది కూడా చాలామంది ఆక్రమణ చేయడానికి ప్రయత్నించారని, ఈ కళ్యాణ మండపం నిర్మాణానికి ఒక కమిటీ వేసుకొని ఆ కమిటీ ద్వారా గవర్నమెంట్ నుంచి అప్రూవల్ తీసుకొని నిర్మాణం చేయాలని ఆలోచనతో ఒక ఆర్డర్ కూడా తీసుకోవడం జరిగిందన్నారు. ఈ మండపం నిర్మాణానికి విరాళాలు ప్రకటించిన దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు. సీజఫ్ గ్రాండ్ కింద 20 లక్షలు మనం పోగు చేయగలిగితే ప్రభుత్వం నుంచి 80 లక్షల సీజఫ్ నిధులు మంజూరు చేసే కార్యక్రమంతో ఈ మండపాన్ని కోటి రూపాయలతో నిర్మాణం ప్రారంభిద్దాం అన్నారు. అంటూ ఇటువంటి మంచి కార్యక్రమాలు ఎన్నో చేయాలని నా తరఫున ఎల్లప్పుడూ సహకారాలు ఉంటాయని తెలియజేశారు. అనంతరం బ్రాహ్మణులచే వేదమంత్రాలతో కొణతాల రామకృష్ణ ని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఘనంగా భగవాన్ సత్యసాయి బాబా శత జయంతి వేడుకలు.

అనకాపల్లి, సి కే న్యూస్ అనకాపల్లి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో భగవాన్ సత్యసాయి బాబా శత జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలనం చేసి బాబా చిత్రపటానికి పుష్పమాలు సమర్పించారు. జిల్లా రెవెన్యూ అధికారి వై. సత్యనారాయణ రావు, గవర కార్పొరేషన్ చైర్మన్, డిఆర్ఓ, సత్యసాయి ట్రస్ట్ జిల్లా అధ్యక్షులు అప్పల నాయుడు, సత్యసాయి భక్తులు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ విజయ కృష్ణన్ మాట్లాడుతూ భగవాన్ సత్యసాయి బాబా బోధనలు సేవ, ప్రేమ, శాంతి, సత్యం, ధర్మం వంటి మానవ విలువలకు ప్రతీకగా నిలిచాయని పేర్కొన్నారు. బాబా సేవా తత్వాన్ని అనుసరిస్తూ అనకాపల్లి జిల్లాలో పలు సేవా కార్యక్రమాలు అమలు అవుతున్నాయని తెలిపారు. జిల్లాలో 100 బాల వికాస్ కేంద్రాలు స్థాపించటం, మహిళలకు శాశ్వత ఉపాధి కల్పించేందుకు 300 మందికి టైలరింగ్ శిక్షణ అందించడం, ఎన్‌టిఆర్ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు ప్రతిరోజూ 150 మందికి భోజన వసతి కల్పించడం, ఏడాదికి రెండు లక్షల మందికి అన్నార్థుల భోజన వసతి అందించడం వంటి సేవా కార్యక్రమాలు ప్రజలకు ఎంతో మేలు చేసేవని చెప్పారు. భగవాన్ సత్యసాయి బాబా జీవితం మానవాళికి సందేశమని, ఆయన ఆధ్యాత్మిక బోధనలు, సేవా కార్యక్రమాలు ఎల్లప్పుడూ అందరికీ ప్రేరణగా ఉంటాయని అన్నారు. తదుపరి ప్రసంగాల్లో అధికారులు, సత్యసాయి సేవా సమితి సభ్యులు భగవాన్ సత్యసాయి బాబా ఆదర్శ జీవితం, సేవా తత్వం గురించి వివరించి, ప్రభుత్వం శత జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం అభినందనీయమని చెప్పారు. కార్యక్రమంలో భజనలు, కీర్తనలు నిర్వహించగా మహా మంగళహారతితో కార్యక్రమం ముగిసింది. అనేక శాఖల అధికారులు, సాయి భక్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉద్యోగాలపై ఎలాన్ మస్క్ నుంచి సంచలన విషయం!

ప్రపంచ కుబేరుడు, టెస్కా సీఈఓ ఎలాన్ మస్క్ నుంచి ఓ షాకింగ్ విషయం తెరపైకి వచ్చింది. వాస్తవానికి గత కొంతకాలంగా ఏఐ వల్ల ఉద్యోగాలు పోతాయని కొందరంటే.. ఏఐ వల్ల అలాంటి ప్రమాదం ఏమీ లేదనేది మరికొందరి వాదనగా వినిపిస్తోన్న వేళ.. అందుకు పూర్తి విభిన్నంగా అన్నట్లుగా ఎలాన్ మస్క్ నుంచి సంచలన స్టేట్ మెంట్ తెరపైకి వచ్చింది. అదే త్వరలో 'జాబ్ ఒక ఆప్షనల్' అని!

అవును... పని భవిష్యత్తు గురించి ఎలాన్ మస్క్ ఓ అద్భుతమైన అంచనా వేశారు. ఇందులో భాగంగా... రాబోయే దశాబ్దాల్లో చాలా మందికి ఉద్యోగం ఒక ఆప్షన్ గా మారవచ్చని అన్నారు. యూఎస్-సౌదీ ఇన్వెస్ట్ మెంట్ ఫోరమ్ లో మాట్లాడిన ఆయన... ఏఐ, రోబోటిక్స్ లో పురోగతి సమాజాన్ని ఎలా పునర్నిర్మించగలదో, సాంప్రదాయ ఉద్యోగాల అవసరాన్ని ఎలా ప్రభావితం చేయగలదనే విషయాలపై తన అభిప్రాయాలు పంచుకున్నారు.ఈ సందర్భంగా స్పందించిన ఎలాన్ మస్క్... దీర్ఘకాలికం అంటే నాకు కచ్చితంగా తెలియదు కానీ... బహుశా 10 నుంచి 20 సంవత్సరాలలో తన అంచనా ప్రకారం ఉద్యోగం లేదా పని అనేది ఐచ్ఛికం అని అన్నారు. భవిష్యత్తులో పనిని ఆటలు ఆడటం లేదా వీడియో గేమ్స్ ఆడటం, సంగీతం వినడం వంటి కార్యకలాపాలతో పోల్చారు. ఈ సందర్భంగా ప్రజలకు ఎంపికలు ఉంటాయని తెలిపారు.

డబ్బు దాని ప్రాముఖ్యతను కోల్పోవచ్చు!:

ఈ మార్పూ కేవలం పనిలోనే కాకుండా ఆర్థిక వ్యవస్థలోనూ విప్లవాత్మక మార్పులకు దారితీస్తుందని మస్క్ భావించారు. ఇందులో భాగంగా... భవిష్యత్తులో ఏఐ, రోబోటిక్స్ ఆధిపత్యం చెలాయించే కాలంలో డబ్బు దాని ప్రాముఖ్యతను కోల్పోవచ్చని మస్క్ అన్నారు. సాంప్రదాయ కరెన్సీని వాడుకలో లేనిదానిగా చేసే ఏఐ సమాజాన్ని ఆయన ప్రస్థావించారు.

ఈ నేపథ్యంలో మానవ జీవితంలో కరెన్సీకి నేడు ఉన్నంత విలువ ఉండకపోవచ్చని తెలిపారు. ఇదే సమయంలో... ఏఐ, హ్యూమనాయిడ్ రోబోలు వాస్తవానికి ప్రపంచవ్యాప్తంగా పేదరికాన్ని నిర్మూలిస్తాయని మస్క్ పేర్కొన్నారు. ప్రస్తుతం టెస్లా ఈ రంగానికి నాయకత్వం వహిస్తుండగా.. ఫ్యూచర్ లో అనేక కంపెనీలు ఈ హ్యూమనాయిడ్ రోబోల ఉత్పత్తి రంగంలోకి అడుగుపెడతాని తెలిపారు.

16 ఏళ్ల ఉమ్మడి జీవితం ఒక్క క్షణంలో ముగిసిన వేళ..!

దుబాయ్ ఎయిర్ షో లో విన్యాసాలు నిర్వహిస్తుండగా తేజస్ జెట్ కూలి, అందులోని పైలట్ వింగ్ కమాండర్ నమాంశ్ సయాల్ దుర్మరణం పాలైన సంగతి తెలిసిందే. ఈ సమయంలో ఆయన నివాసం వద్ద హృదయ విదారక దృశ్యాలు కనిపిస్తున్నాయి. కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. మరోవైపు దేశం మొత్తం ఆయన మృతికి సంతాపం వ్యక్తం చేస్తోంది.అవును... దుబాయ్ ఎయిర్ షోలో జరిగిన ప్రదర్శనలో భారత వైమానిక దళ పైలట్ వింగ్ కమాండర్ నామాంశ్ సయాల్ మరణించిన సంగతి తెలిసిందే. ఈ సమయంలో తమ ధైర్యవంతుడైన కుమారుడు ఇకపై తమతో లేడని కుటుంబం ఇప్పటికీ నమ్మలేకపోతోంది. ఈ సందర్భంగా నామాంశ్ ప్రేమ వివాహం చర్చకు వచ్చింది. ఈ సందర్భంగా ఆయన భార్య, కుమార్తె గురించి అయినవారు మరింత కన్నీరుమున్నీరవుతున్నారు.

హిమాచల్ ప్రదేశ్ లోని కాంగ్రాకు చెందిన నామ్నాష్ ప్రేమ వివాహం చేసుకున్నారు. ఆయన భార్య అఫ్సానా కూడా భార వైమానిక దళలో అధికారిణి కావడం గమనర్హం. వీరిద్దరూ తమ ప్రయాణంలో ఎన్నో కలలు కన్నారు, దేశాన్ని రక్షించడానికి కలిసి ప్రమాణం చేసి, ప్రయాణిస్తున్నారు. అయితే తేజస్ కూలిపోవడంతో వీరి 16 ఏళ్ల ఉమ్మడి జీవితం ఒక్క క్షణంలో ముగిసింది! వీరికి 7ఏళ్ల కుమార్తె ఉంది.

చివరి క్షణంలో దూకే ప్రయత్నం!:

దుబాయ్ ఎయిర్ షోలో తేజస్ జెట్ విమానం తక్కువ ఎత్తులో వైమానిక విన్యాసం చేస్తుండగా.. అది నేలపైకి దూసుకెళ్లిన వెంటనే భారీ అగ్నిగోళంగా మారిన సంగతి తెలిసిందే. దీనికి సంబంధించిన తాజా వీడియో సంచలనంగా మారింది. ఈ క్రమంలో.. ఈ ప్రమాదం చివరి సెకన్లలో ఏమి జరిగిందో కొత్త వీడియో స్పష్టంగా చూపిస్తుందనే చర్చ తెరపైకి వచ్చింది. ఇందులో భాగంగా... విమానంలో మంటలు వ్యాపించిన సమయంలో పారాచూట్ లాంటి వస్తువు కనిపిస్తుంది! అంటే... ప్రమాదాన్ని గ్రహించిన పైలెట్ బయటకు రావడానికి ప్రయత్నించాడని.. కానీ, అప్పటికే చాలా ఆలస్యం అయ్యిందనే విషయాన్ని ఇది సూచిస్తుందని నిపుణులు చెబుతున్నారు. పైలెట్ తిరిగి కంట్రోల్ సాధించడానికి, విమానాన్ని కాపాడటానికి ప్రయత్నించడంవల్ల ఇది జరిగి ఉంటుందని అంటున్నారు.

తేజాస్ లో మొదటి మరణం!:

భారతదేశంలో మొట్టమొదటి స్వదేశీ తేలికపాటి మల్టీరోల్ ఫైటర్ జెట్ అయిన తేజాస్.. దాని 10 సంవత్సరాల సేవలో ఇదే మొదటి మరణంగా నిలిచింది. వాస్తవానికి గత ఏడాది మార్చిలో జైసల్మేర్ సమీపంలో ఒక తేజస్ కుప్పకూలినపటికీ.. ఆ ఘటనలో పైలట్ సురక్షితంగా బయటపడగలిగారు.

టీవీకే మేనిఫెస్టో లీక్ ఇచ్చిన విజయ్.. ఇవి తాజా సంచలనం!

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా నాలుగు నుంచి ఐదు నెలల వ్యవధి మాత్రమే మిగిలి ఉండటంతో.. అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు తమ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించాయి. ఈ విషయంలో సినీనటుడు, టీవీకే అధినేత విజయ్.. కరూర్ ఘటన అనంతరం జనాల్లోకి వచ్చారు. ఈ సందర్భంగా తన పార్టీ మేనిఫెస్టోలోని అంశాల్లో కొన్ని కీలక విషయాలను వెల్లడించారు. ఇవి చర్చనీయాంశంగా మారాయి.

అవును... వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న తమిళనాడులో రాజకీయాలు హాట్ హాట్ గా మారుతున్నాయి. ఆ వేడిని మరింత పెంచే క్రమంలో అన్నట్లుగా టీవీకే పార్టీని స్థాపించిన సినీ నటుడు విజయ్.. సరికొత్త హామీలతో తెరపైకి వచ్చారు. తాజాగా ఓ ఇంజినీరింగ్ కాలేజీ ఆడిటోరియంలో ముందుగా ఎంపిక చేసిన కార్యకర్తలు, ప్రజలతో విజయ్ మాట్లాడారు. ఈ సందర్భంగా తన ఆశయాలు, లక్ష్యాలను వివరించారు!తాజాగా జరిగిన సమావేశంలో మైకందుకున్న విజయ్... అధికార డీఎంకే తనపై చేస్తోన్న విమర్శలపై స్పందించారు. టీవీకేకూ స్పష్టమైన రాజకీయ ప్రణాళిక లేదని చేసిన విమర్శపై స్పందిస్తూ.. ప్రజలను దోచుకుంటున్న డీఎంకేకు టీవీకే ఆదర్శాలను ప్రశ్నించే హక్కు లేదని.. సమానత్వం అనే ఆదర్శంతోనే టీవీకే ఏర్పడిందని విజయ్ తెలిపారు.ఇదే సమయంలో.. రాజ్యాంగంలోని ఉమ్మడి జాబితా నుంచి విద్యను రాష్ట్ర జాబితాకు మార్చాలనే కీలక డిమాండ్ ను తెరపైకి తెచ్చిన విజయ్... త్వరలో వివరణాత్మక మ్యానిఫెస్టోను విడుదల చేస్తామని తెలిపారు. ఈ విధంగా తన మ్యానిఫెస్టోలోని కొన్ని కీలక అంశాలను మాత్రం ప్రజలకు వివరించారు. ఇందులో ప్రధానంగా ప్రజలందరికీ సొంతిల్లు, ప్రతీ ఇంటికీ బైక్ అనే అంశాలను తెరపైకి తెచ్చారు.

ఈ సందర్భంగా... ప్రజలందరికీ సొంతిల్లు, ప్రతీ ఇంటికీ బైక్, కారు ఉండేలా చూస్తానని.. అదే సమయంలో శాంతిభద్రతలను కఠినతరం చేస్తానని చెప్పిన విజయ్... ఈ హామీలపై వివరణాత్మక నివేదికను త్వరలో విడుదల చేస్తామని తెలిపారు. ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచడం ద్వారా ప్రతీ కుటుంబానికి బైక్, కారు అందించడమే టీవీకే లక్ష్యమని తెలిపారు. అదేవిధంగా... ప్రతీ ఇంట్లో ఒక పట్టభద్రుడికి భరోసా కల్పిస్తామని అన్నారు.

అదేవిధంగా... విద్యారంగంలోనూ పలు సంస్కరణలు తీసుకొస్తామని విజయ్ ప్రకటించారు. మత్స్యకారులు, కార్మికులు, నేత కార్మికులు, ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులతో సంప్రదించి అభివృద్ధి ప్రాజెక్టులను అమలు చేస్తామని.. విపత్తులను నివారించడానికి మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తామని విజయ్ ప్రకటించారు.

కాగా.. కరూర్ లో జరిగిన తొక్కిసలాట విషాదం తర్వాత ఆగిపోయిన తన ఎన్నికల ప్రచార కార్యకలాపాలను విజయ్ తిరిగి ప్రారంభించారు. ఇందులో భాగంగా... టీవీకే కార్యకర్తలు, తన మద్దతుదారులతో కాంచీపురం జిల్లాలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఒక ఇంజినీరింగ్ కాలేజీ ఆడిటోరియంలో జరిగిన ఈ కార్యక్రమంలో 2000 మంది హాజరయ్యారు.

2026లో ఏ డిగ్రీలు చేసిన వారికి ఎక్కువ ఉద్యోగ అవకాశాలో తెలుసా?

ఏ డిగ్రీ చదివితే ఉద్యోగం తొందరగా వస్తుంది? ఈ ప్రశ్నలు నిత్యం వినిపించేవే, చాలా మందిలో కనిపించేవే! ఈ సమయంలో.. కాలేజీలు, విద్యార్థులు, రిక్రూటర్లు అత్యంత ఉపాధి అవకాశాలున్న డిగ్రీల గురించి మాట్లాడేటప్పుడు ఎక్కువగా టెక్నికల్ ఎడ్యుకేషన్ పై చర్చ జరుగుతుంటుంది. ఈ సమయంలో తాజాగా "ఇండియా స్కిల్స్ రిపోర్ట్ - 2026" కొన్ని కీలక విషయాలు వెల్లడించింది.అవును... ఏ డిగ్రీ చేస్తే ఎక్కువ ఉపాధి అవకాశాలకు అవకాశం ఉందనే చర్చ నిత్యం జరిగేదే. అయితే దీనికి సంబంధించిన లెక్కలు ప్రతి ఏటా మారుతున్నాయి. ఈ విషయంలో ప్రధానంగా ఎంబీయే గురించి చెప్పుకోవచ్చు. గత ఏడాది ఈ డిగ్రీ చేసిన వారి ఉద్యోగ సామర్థ్యం 78%గా ఉండగా.. ఇప్పుడు దాని సామర్థ్యం తగ్గింది. ఇందులో భాగంగా... ఇప్పుడు ఆ సంఖ్య 72.76%గా ఉంది.

సీఎస్, ఐటీ కి బిగ్ ఛాన్స్!:

తాజా నివేదిక ప్రకారం.. కంప్యూటర్ సైన్స్ (సీఎస్), ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ) గ్రాడ్యుయేట్లు భారతదేశంలో అత్యధికంగా ఉపాధి పొందేందుకు అర్హులుగా కొనసాగుతున్నారు. ఈ నివేదిక సీఎస్, ఐటీ గ్రాడ్యుయేట్ల డిమాండ్ ను పరిశ్రమలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), క్లౌడ్ టెక్నాలజీ లను డిగ్రీలతో పాటు నేరుగా అనుసంధానిస్తుందని అంటున్నారు! ఇదే క్రమంలో... ఎంట్రీ లెవెల్ ప్రతిభ కలిగి ఉన్నవారిలో ఐటీ అగ్రస్థానంలో ఉందని.. మొత్తం ఫ్రెషర్స్ లో 35% మంది ఐటీ ఉద్యోగాలలోకి నియమితులవుతున్నారని నివేదిక పేర్కొంది. ఈ సంఖ్య సీఎస్, ఐటీ గ్రాడ్యుయేట్లు ఇంత స్థిరమైన ఉపాధిని ఎందుకు పొందుతున్నారో వివరిస్తుంది! అయితే కేవలం డిగ్రీలు మాత్రమే కాకుండా.. వీటికి తోడు ఏఐ లేదా క్లౌడ్ వంటి స్పెషలైజేషన్స్ ఉంటే అది మరింత సురక్షితమని అంటున్నారు!

తగ్గుతోన్న ఎంబీయే ఉద్యోగ సామర్థ్యం!:

వాస్తవానికి గతంలో ఎంబీయే ఉద్యోగ సామర్థ్యం 78%గా ఉండగా... 2026లో దాని ఉద్యోగ సామర్థ్యం 72.76% కి తగ్గింది. తాజా నివేదికలో ఇది ఒక ముఖ్యమైన మార్పు అని చెప్పొచ్చు. అందుకు ప్రధాన కారణం... క్లాసికల్ మేనేజ్మెంట్ గ్రాడ్యుయేట్ల కంటే అనాలసిస్, టెక్ ఆధారిత కార్యకలాపాలు కలగలిపిన డిజిటల్ అవగాహన ఉన్న ఎంబీయేలను యజమానులు ఎక్కువగా ప్రాధాన్యత ఇవ్వడమే అని అంటున్నారు. అంటే.. సాధారణ ఎంబీయే ఇకపై సరిపోదన్నమాట!

ఇదే క్రమంలో బీకాం వంటి కామర్స్ కోర్సులకు ఉద్యోగ సామర్థ్యం 62.81% గా ఉండగా.. ఐటీయేతర సైన్స్ కోర్సులకు 61%.. ఆర్ట్స్ కోర్సులకు 55.55%.. ఐటీఐ 45.95%.. పాలిటెక్నిక్ (డిప్లొమా) 32.92% గా ఉందని నివేదిక వెల్లడించింది.ఫైనల్ గా ఈ ఇండియా స్కిల్స్ రిపోర్ట్ - 2026 చెప్పేదేమిటంటే... ఇకపై డిగ్రీ మాత్రమే కీలకం కాదు.. దీనికి సరైన నైపుణ్యాలు తోడవ్వడం కచ్చితంగా అది కీలకం. ఈ క్రమంలో.. డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్, ఏఐ కారణంగా సీఎస్ (80%), ఐటీ (78%) ఉపాధి సామర్థ్యాల్లో అగ్రస్థానంలో నిలిచాయి. ఇదే సమయలో డేటా లేదా డోమైన్ బలం జత చేయకపోతే ఎంబీయే బ్రైట్ నెస్ తగ్గుతుంది!

42 సరస్సులు బద్ధలయ్యేందుకు సిద్ధం.. వణుకుతున్ననేపాల్

మన పొరుగున ఉన్న బుజ్జి దేశం నేపాల్. అక్కడి ఒక ప్రావిన్స్ లో 42 సరస్సులు అత్యంత ప్రమాదకరంగా మారాయన్న విషయాన్ని బయటపెట్టాడు మన దేశానికి చెందిన నిపుణుడు. నేపాల్ లో అత్యంత ఎత్తైన పర్వతాల మధ్య ఏర్పడిన హిమానీ సరస్సులు (వీటినే గ్లేసియర్ లేక్స్) ఇప్పుడు దిగువ ప్రాంతాల ప్రజలపై యమపాశాలుగా మారేందుకు సిద్ధంగా ఉన్నట్లుగా అంతర్జాతీయ సమీకృత పర్వతాభివృద్ధి కేంద్రం నిర్వహించిన చర్చా కార్యక్రమంలో భారత్ కు చెందిన ఈ రంగ నిపుణుడు శరద్ ప్రసాద్ జోషి హెచ్చరించారు.ఈ హెచ్చరికతో నేపాలీయులు కళ్లు తెరిచారు. ఇప్పుడేం చేయాలో అర్థం కాని పరిస్థితి. గ్లేసియర్ నుంచి ప్రవహించే నీటి కారణంగా పర్వత సానువుల వద్ద ఏర్పడే సరస్సుల్ని గ్లేసియర్ లేక్ లుగా వ్యవహరిస్తారు. ఈ తరహాకు చెందిన 42 సరస్సులు భారీ స్థాయిలో నీటితో నిండుకుండలా మారాయి. ఇవే క్షణంలో అయినా బద్ధలై దిగువకు పెద్ద ఎత్తున నీరు దూసుకురానుంది.అదే జరిగితే.. దిగువన ఉన్న ప్రాంతాల్లోని ప్రజల ఇళ్లు.. వ్యాపారాలు.. పంటలు నాశనం కావటం ఖాయం. నేపాల్ మొత్తంలో ఈ తరహా హిమానీ సరస్సులు 2069 ఉండగా.. కోషి ప్రావిన్స్ లోని 42 సర్ససులు అత్యంత ప్రమాదకరంగా మారాయి. మూడు కిలో మీటర్ల పొడవు.. 206 మీటర్లలోతైన తల్లోపోఖారీ సరస్సు ఇందులో మరింత డేంజర్ గా మారినట్లుగా ఆయన పేర్కొన్నారు. భారత నిపుణుడి హెచ్చరిక నేపథ్యంలో ఈ గండం నుంచి ప్రజల్ని గట్టెక్కించేందుకు వీలుగా నేపాల్ కు చెందిన వివిధ విభాగాలు ఫోకస్ చేశాయి. మొత్తంగా విపత్తు విరుచుకుపడేందుకు సిద్ధంగా ఉన్న అంశాన్ని మనోడు చేసిన హెచ్చరిక.. నేపాల్ కు హెచ్చరికగా మారి.. నష్టాన్ని అంతో ఇంతో తగ్గించే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయి.

నువ్వులు మన శరీరానికి చేసే మేలు అంతా ఇంతా కాదు.. రోజూ వాటిని ఇలా తినండి..

భారతీయులు ఎంతో పురాతన కాలం నుంచి తింటున్న ఆహారాల్లో నువ్వులు కూడా ఒకటి. నువ్వులకు కొన్ని వేల ఏళ్ల చరిత్ర ఉంది. వీటిని ఎంతో కాలం నుంచి ఆహారంగా తింటున్నారు. నువ్వులతో అనేక రకాల వంటకాలను తయారు చేస్తుంటారు. నువ్వులతో తయారు చేసే తీపి వంటకాలు ఎంతో రుచిగా ఉంటాయి. నువ్వుల్లో మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు ఉంటాయి. ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రోటీన్లు, ఫైబర్, మినరల్స్, వృక్ష సమ్మేళనాలు అధికంగా ఉంటాయి. ఇవి మనకు పోషణను, శక్తిని అందిస్తాయి. నువ్వులను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక లాభాలు కలుగుతాయి. నువ్వులను గుప్పెడు మోతాదులో తీసుకుని పెనంపై కాస్త వేయించి రోజూ తినాలి. దీని వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. నువ్వులను తినడం వల్ల పలు అనారోగ్య సమస్యలను సైతం నయం చేసుకోవచ్చు.

హైబీపీ ఉన్నవారికి..

నువ్వుల్లో ఫైటో స్టెరాల్స్, లిగ్నన్స్ అనే పోషకాలు అధికంగా ఉంటాయి. ఇవి మన శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. దీనివల్ల రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. దీంతో హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు. నువ్వుల్లో మెగ్నిషియం అధికంగా ఉంటుంది. ఇది రక్త నాళాలను ప్రశాంతంగా మారుస్తుంది. రక్త సరఫరా మెరుగు పడేలా చేస్తుంది. దీని వల్ల బీపీ నియంత్రణలో ఉంటుంది. హైబీపీ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. నువ్వుల్లో ఐరన్, కాపర్ అధికంగా ఉంటాయి. ఇవి ఎర్ర రక్త కణాలు, హిమోగ్లోబిన్ ఉత్పత్తి అయ్యేలా చేస్తాయి. దీని వల్ల రక్తం వృద్ధి చెందుతుంది. రక్తహీనత తగ్గుతుంది.

ఎముకల దృఢత్వానికి..

నువ్వుల్లో అనేక రకాల మినరల్స్ సమృద్ధిగా ఉంటాయి. ముఖ్యంగా క్యాల్షియం, మెగ్నిషియం, మాంగనీస్, ఫాస్ఫరస్ వంటి మినరల్స్‌ను అధికంగా పొందవచ్చు. ఇవి ఎముకల నిర్మాణానికి సహాయం చేస్తాయి. ఎముకల సాంద్రతను పెంచుతాయి. దీని వల్ల ఎముకలు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. విరిగిన ఎముకలు ఉన్నవారు నువ్వులను రోజూ తింటుంటే ఎముకలు త్వరగా అతుక్కుంటాయి. నువ్వుల్లో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు సైతం అధికంగా ఉంటాయి. అలాగే వీటిల్లో సెసమోల్ అధికంగా ఉంటుంది. ఇది యాంటీ ఇన్ ఫ్లామేటరీ కారకంగా పనిచేస్తుంది. అందువల్ల కీళ్ల నొప్పులు, వాపుల నుంచి ఉపశమనం లభిస్తుంది. ముఖ్యంగా ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది.

డయాబెటిస్ ఉంటే..

నువ్వులను రోజూ ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రోటీన్లు అధికంగా లభించి షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. డయాబెటిస్ ఉన్నవారికి ఎంతో మేలు చేస్తాయి. టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారు వీటిని రోజూ తింటుంటే ఫలితం ఉంటుంది. ఫైబర్ అధికంగా ఉన్న కారణంగా నువ్వులను రోజూ తింటుంటే జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. ముఖ్యంగా మలబద్ధకం తగ్గుతుంది. అలాగే అధిక బరువును తగ్గించుకోవచ్చు. నువ్వులను తినడం వల్ల సెసమిన్, సెసమోల్ అనే యాంటీ ఆక్సిడెంట్లు లభిస్తాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను తొలగిస్తాయి. దీని వల్ల కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. ముఖ్యంగా క్యాన్సర్ కణాలు నాశనం అవుతాయి. క్యాన్సర్లు రాకుండా అడ్డుకోవచ్చు. నువ్వుల్లో అనేక రకాల బి విటమిన్లతోపాటు జింక్ కూడా అధిక మొత్తంలో ఉంటుంది. కనుక వీటిని రోజూ తింటుంటే శరీర మెటబాలిజం మెరుగు పడుతుంది. శరీరంలో శక్తి స్థాయిలు అధికంగా ఉంటాయి. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. ఇలా నువ్వులను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు.

పచ్చి మిర్చి లేదా ఎండు మిర్చి..

రెండింటిలో మనకు ఏవి ఎక్కువ పోషకాలను అందించి మేలు చేస్తాయి..?

మిరపకాయలను మనం రోజూ వంటల్లో వేస్తుంటాం. కొందరు పచ్చి మిర్చిని ఎక్కువగా వాడుతారు. కొందరు ఎండు మిర్చిని లేదా ఎండు కారాన్ని వాడుతారు. వేటిని వాడినా కూరల్లో వేస్తే మాత్రం కారంగానే ఉంటాయి. అయితే పచ్చి మిర్చి లేదా ఎండు మిర్చి.. రెండింటిలో ఏవి మనకు ఎక్కువ లాభాలను, పోషకాలను అందిస్తాయి.. అని చాలా మంది సందేహిస్తుంటారు. అయితే ఇందుకు పోషకాహార నిపుణులు ఏమని సమాధానాలు చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం. పచ్చి మిర్చి లేదా ఎండు మిర్చి ఏదైనా సరే పోషకాలు అధికంగానే ఉంటాయి. కానీ పచ్చి మిర్చిలో పోషకాల శాతం కాస్త ఎక్కువగా ఉంటుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. కనుక పోషకాలు అధికంగా కావాలంటే పచ్చి మిర్చిని తినాల్సి ఉంటుంది. అయితే పచ్చి మిర్చిని నేరుగా తినకూడదు. ఉడకబెట్టి తినాలి. దీని వల్ల ఎక్కువ పోషకాలను పొందవచ్చని అంటున్నారు.

పచ్చి మిర్చి..

పచ్చి మిర్చిలో విటమిన్ సి అధిక మొత్తంలో ఉంటుంది. ఇది శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. రోగ నిరోధక శక్తి పెరిగేలా చేస్తుంది. మన శరీరంలో కొల్లాజెన్ ఉత్పత్తికి సహాయం చేస్తుంది. దీని వల్ల చర్మం సురక్షితంగా మారి ఆరోగ్యంగా ఉంటుంది. విటమిన్ సి వల్ల మనం తినే ఆహారాల్లో ఉండే ఐరన్‌ను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. దీని వల్ల ఐరన్ లోపం సమస్యను తగ్గించుకోవచ్చు. పచ్చి మిర్చిలో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. క్యాలరీలు అసలు ఉండవు. కనుక పచ్చి మిర్చిని తింటే డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉంటారు. అలాగే బరువును నియంత్రణలో ఉంచుకోవచ్చు. పచ్చి మిర్చిలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణశక్తిని పెంచుతుంది. మలబద్ధకం తగ్గేలా చేస్తుంది.

ఎండు మిర్చి..

పచ్చిమిర్చిలో క్యాప్సైయిసిన్ అనే సమ్మేళనం అధికంగా ఉంటుంది. ఇది శరీర మెటబాలిజంను పెంచుతుంది. దీని వల్ల కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. ఇక ఎండు మిర్చి లేదా ఎండు కారం తింటే విటమిన్ ఎ ను అధికంగా పొందవచ్చు. మిర్చి ఎరుపు రంగులోకి మారడం వల్ల అందులో బీటా కెరోటిన్ శాతం పెరుగుతుంది. ఇది మన శరీరంలో విటమిన్ ఎ గా మారుతుంది. విటమిన్ ఎ వల్ల కంటి చూపు మెరుగు పడుతుంది. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. గొంతు, ఊపిరితిత్తుల్లో ఉండే కఫం కరిగిపోతుంది. దగ్గు, జలుబు వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. ముక్కు దిబ్బడ తగ్గిపోతుంది. ఆస్తమా, బ్రాంకైటిస్ వంటి సమస్యలు ఉన్నవారికి మేలు జరుగుతుంది. ఎండు మిర్చిలో క్యాప్సైయిసిన్ శాతం పెరుగుతుంది. ఇది మరింత మెరుగ్గా మెటబాలిజంను పెంచి ఇంకా ఎక్కువగా కొవ్వు కరిగేలా చేస్తుంది. అలాగే నొప్పుల నుంచి ఉపశమనం లభించేలా చేస్తుంది.

వేటిని తినాలి..?

ఎండు మిర్చిలో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది రక్త నాళాలను వెడల్పుగా మారుస్తుంది. దీంతో రక్త సరఫరా మెరుగు పడుతుంది. బీపీ తగ్గుతుంది. ఎండు మిర్చిలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి యాంటీ ఇన్ ఫ్లామేటరీ కారకాలుగా పనిచేస్తాయి. కనుక ఎండు మిర్చిని తీసుకుంటే కీళ్ల నొప్పులు, వాపుల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఆర్థరైటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది. అయితే ఎండు మిర్చి లేదా పచ్చి మిర్చి రెండూ మనకు లాభాలను అందించేవే. కానీ విటమిన్ సి, చర్మ సంరక్షణ, జీర్ణ సమస్యలను తగ్గించుకోవడం కోసం, ఇతర పోషకాలకు గాను పచ్చిమిర్చిని తినాలి. అదే విటమిన్ ఎ, కంటి చూపు, రోగ నిరోధక శక్తి, నొప్పులకు గాను ఎండు మిర్చిని తీసుకోవాల్సి ఉంటుంది. ఇలా వీటిని తీసుకుంటే ఆరోగ్యకరమైన ప్రయోజనాలను పొందవచ్చు.

ఉల్లిపాయలతో ఇంటి చిట్కాలు..

ఈ విధంగా వాడితే ఎన్నో అనారోగ్యాలకు చెక్ పెట్టవచ్చు..!

ఉల్లిపాయలను మనం రోజూ వంటల్లో వాడుతుంటాం. అనేక రకాల కూరల్లో ఉల్లిపాయలను వేస్తుంటారు. ఉల్లిపాయలను వేస్తే వంటకాలకు చక్కని రుచి, వాసన వస్తాయి. ఉల్లిపాయలను పచ్చిగా కూడా తింటుంటారు. అయితే ఆయుర్వేద ప్రకారం ఉల్లిపాయలు మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. ఉల్లిపాయల్లో అనేక పోషకాలు ఉంటాయి. అందువల్ల ఉల్లిపాయలను రోజూ పచ్చిగా తింటే అనేక లాభాలను పొందవచ్చు. అయితే ఉల్లిపాయలను పలు విధాలుగా ఉపయోగించడం వల్ల కొన్ని రకాల వ్యాధులను నయం చేసుకోవచ్చు. పలు ఇంటి చిట్కాల్లో ఉల్లిపాయలను ఉపయోగించాల్సి ఉంటుంది. దీనివల్ల పలు అనారోగ్య సమస్యలు నయం అవుతాయి. ఆరోగ్యంగా ఉంటారు. అనేక వ్యాధులు, ఇన్ఫెక్షన్లను తగ్గించడంలోనూ ఇవి అద్భుతంగా పనిచేస్తాయి. అందుకుగాను ఉల్లిపాయలతో పలు పదార్థాలను కలిపి వాడాల్సి ఉంటుంది.

హైబీపీ తగ్గేందుకు, రోగ నిరోధక శక్తి పెరిగేందుకు..

హైబీపీని తగ్గించడంలో ఉల్లిపాయలు అద్భుతంగా పనిచేస్తాయి. అందుకు గాను ఉల్లిపాయ రసం, తేనెలను ఒక టీస్పూన్ చొప్పున తీసుకుని కలిపి రోజూ ఉదయం, సాయంత్రం సేవిస్తుండాలి. దీంతో రక్త సరఫరా మెరుగు పడుతుంది. బీపీ తగ్గుతుంది. హైబీపీ ఉన్నవారికి మేలు జరుగుతుంది. భోజనంలో భాగంగా పచ్చి ఉల్లిపాయను 30 గ్రాముల మోతాదులో తింటుండాలి. దీంతో జీర్ణ సమస్యలు ఉండవు. ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. ఉల్లిపాయలు, కీరదోస, టమాటాలు, క్యారెట్, కొత్తిమీరలను తీసుకుని కట్ చేసి మిక్సీలో వేసి పేస్ట్ లా చేయాలి. అందులో నిమ్మరసం పిండి రోజుకు ఒక్కపూట తీసుకోవాలి. దీని వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. సీజనల్ వ్యాధులకు చెక్ పెట్టవచ్చు. ముఖ్యంగా దగ్గు, జలుబు వంటి సమస్యలు తగ్గుతాయి. వ్యాధులు, ఇన్ఫెక్షన్లు నయం అవుతాయి.

శ్వాసకోశ వ్యవస్థ పనితీరుకు..

ఉల్లిపాయల రసం 2 టీస్పూన్లు, తేనె 2 టీస్పూన్లు, అల్లం రసం 1 టీస్పూన్ మోతాదులో తీసుకుని బాగా కలిపి భోజనం తరువాత రోజూ తీసుకోవాలి. ఇలా రోజూ రాత్రి పూట తీసుకోవాల్సి ఉంటుంది. దీని వల్ల శ్వాసకోశ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. దగ్గు, జలుబు తగ్గుతాయి. ముఖ్యంగా ఆయాసం నుంచి ఉపశమనం లభిస్తుంది. ఆస్తమా ఉన్న వారికి మేలు జరుగుతుంది. అలాగే ఈ చిట్కాను పాటిస్తుంటే ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. ఆకలి పెరుగుతుంది. ఉల్లిపాయల రసం 1 టీస్పూన్, తేనె 1 టేబుల్ స్పూన్ మోతాదులో తీసుకుని రెండింటినీ కలిపి రోజుకు 3 పూటలా తాగాలి. ఇలా చేస్తుండడం వల్ల కూడా రోగ నిరోధక శక్తిని పెంచుకోవచ్చు. దగ్గు, జలుబు తగ్గుతాయి. టాన్సిల్స్ ఉన్నవారికి ఎంతగానో ఉపశమనం లభిస్తుంది. టాన్సిల్స్ వాపులను తగ్గించుకోవచ్చు.

కీళ్ల నొప్పులు, వాపుల సమస్యకు..

ఆవనూనెతో ఉల్లిపాయలను కలిపి మెత్తగా దంచాలి. అనంతరం ఆ మిశ్రమాన్ని కీళ్ల నొప్పులు ఉన్న చోట రాయాలి. ఇలా రోజూ చేస్తుంటే కీళ్ల నొప్పులు, వాపులు తగ్గిపోతాయి. ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. కొద్దిగా నెయ్యిని వేడి చేసి దాన్ని చర్మంపై గడ్డలు ఉండే చోట రాయాలి. అనంతరం ఉల్లిపాయలను ఉడికించి దంచి ఆ మిశ్రమాన్ని ఆయా భాగాలపై రాయాలి. తరువాత కట్టు కట్టాలి. దీంతో గడ్డలు మెత్తబడి పగిలిపోతాయి.

సమస్య తగ్గుతుంది. అలాగే ముక్కు నుంచి రక్తం కారే సమస్య ఉన్నవారు ఉల్లిపాయలను దంచి రసం తీసి దాన్ని రెండు చుక్కల చొప్పున ముక్కు రంధ్రాల్లో వేస్తుండాలి. దీంతో సమస్య నుంచి బయట పడవచ్చు. చెవినొప్పిని తగ్గించడంలోనూ ఉల్లిపాయలు బాగానే పనిచేస్తాయి. ఇందుకు గాను ఉల్లిపాయల రసాన్ని వేడి చేసి 2 లేదా 3 చుక్కల చొప్పున చెవుల్లో వేయాలి. ఇలా చేస్తుంటే సమస్య తగ్గిపోతుంది. పాదాల పగుళ్లపై ఉల్లిపాయలను మర్దనా చేస్తుంటే సమస్య నుంచి బయట పడవచ్చు. ఇలా అనేక రకాలుగా ఉల్లిపాయలను ఇంటి చిట్కాల్లో ఉపయోగించుకోవచ్చు. అనారోగ్య సమస్యల నుంచి బయట పడవచ్చు.

గాలి కాలుష్యంతో బ్రెయిన్ స్ట్రోక్

బ్రెయిన్ స్ట్రోక్ ప్రమాదాన్ని గాలి కాలుష్యం పెంచుతున్నది. ఏటా లక్షల మంది ప్రాణాలను తీస్తున్నదని 2024 బయోమెడ్ సెంట్రల్ (బీఎంసీ) పబ్లిక్ హెల్త్ అధ్యయనం వెల్లడించింది. వాయు కాలుష్యం వల్ల ప్రపంచవ్యాప్తంగా దాదాపు ఇరవై లక్షల మంది స్ట్రోక్ బారిన పడుతున్నట్లు ఈ సర్వే తేల్చింది. భారతదేశంతో సహా తక్కువ, మధ్య ఆదాయ దేశాలలో సంభవించే నాలుగు బ్రెయిన్ స్ట్రోక్ మరణాలలో.. ఒకటి గాలి కాలుష్యం వల్లేనని కనుగొన్నది. ముఖ్యంగా.. నగరాలు, పట్టణ ప్రాంత యువకులు ఎక్కువగా దీని బారిన పడుతున్నట్లు వెల్లడైంది. పీఎం 2.5 వంటి సూక్ష్మ కణాలు.. ఊపిరితిత్తుల రక్షణ వ్యవస్థను దాటుకొని రక్తప్రవాహంలోకి ప్రవేశిస్తున్నాయట. రక్త నాళాల్లో అడ్డంకులు సృష్టించి.. బ్రెయిన్ స్ట్రోక్‌కు కారణం అవుతున్నాయని అధ్యయనకారులు చెబుతున్నారు.

మన దేశంలో మూడు దశాబ్దాలుగా బ్రెయిన్ స్ట్రోక్ కేసులు విపరీతంగా పెరుగుతున్నాయి. గాలి కాలుష్యం వల్ల స్ట్రోక్ బారిన పడుతున్నవారిలో యువతే ఎక్కువగా ఉంటున్నదట. దాదాపు 20-30 శాతం స్ట్రోక్‌లు 50 ఏళ్లలోపు వారిలోనే సంభవిస్తున్నాయట. వీరిలో ప్రాణాలతో బయటపడిన వారిలో 50 శాతం మంది శాశ్వత వైకల్యాలతో మిగిలిపోతున్నారట.

ఈ పరిస్థితిని తప్పించుకోవాలంటే.. ఆకస్మికంగా బలహీనమవ్వడం, మాటలు తడబడటం, ముఖం వాలిపోవడం, శరీరం సమతుల్యత కోల్పోవడం లాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని నిపుణులు చెబుతున్నారు. ఇక రక్తపోటు, మధుమేహం, కొలెస్ట్రాల్‌ను నియంత్రణలో ఉంచుకోవడంతోపాటు ధూమపానం మానేయడం, చురుకైన జీవనశైలి, గాలి కాలుష్యానికి దూరంగా ఉండటం, ఎయిర్ ప్యూరిఫైయర్‌లను ఉపయోగించడం వల్ల స్ట్రోక్ ప్రమాదం నుంచి బయట పడొచ్చని చెబుతున్నారు.

తెలుగు దర్శకుడి సలహా జాన్వీ వింటుందా?

అవును.. జాన్వీకపూర్ ని అతడు నియంత్రిస్తున్నాడు. ఫలానా పరిశ్రమలో మాత్రమే నటించాలని, తిరిగి హిందీ చిత్రసీమకు వెళ్లొద్దని సలహాలిస్తున్నాడు. సక్సెస్ కావాలంటే తెలుగు పరిశ్రమనే నమ్ముకోవాలని కూడా సూచించాడు. అయితే జాన్వీకపూర్ సదరు తెలుగు దర్శకుడి మాటలు వింటుందా? అతడు ఇచ్చిన సలహా ఏమిటి? అది నిజంగా అంత విలువైనదా? వివరాల్లోకి వెళితే..అతిలోక సుందరి శ్రీదేవి తనయ జాన్వీకపూర్ ఇటీవల పూర్తిగా తెలుగు సినిమాలపైనే ఫోకస్ చేస్తున్నట్టు అనిపిస్తోంది. దీనికి కారణం బాలీవుడ్ లో ఈ అమ్మడికి అస్సలు ఏదీ కలిసి రాకపోవడమే. ఎన్నో ఆశలు పెట్టుకున్న పరమ్ సుందరి, సన్నీ సంస్కారికి తులసీ కుమారి లాంటి చిత్రాలు ఫ్లాపులయ్యాయి. అంతకుముందు కూడా కొన్ని వరుస యావరేజ్ సినిమాలతోనే సరిపెట్టుకుంది. హిందీ చిత్రసీమలో జాన్వీ కెరీర్ ఆశించినంతగా వెలగలేదనడానికి ఇవన్నీ సంకేతాలు. జాన్వీకి ఒకదాని వెంట ఒకటిగా అవకాశాలు వచ్చినా కానీ, ఇవేవీ బ్లాక్ బస్టర్లు కావడం లేదు. అందువల్ల రష్మిక మందన్న, కియరా రేంజులో దూసుకుపోవడం ఈ అమ్మడికి కుదరడం లేదు.అయితే తెలుగు దర్శకుడు, ఓదెలా 2 ఫేం అశోక్ తేజ ఇప్పుడు జాన్వీ కపూర్ కెరీర్ జర్నీపై చేసిన వ్యాఖ్యలు హాట్ టాపిగ్గా మారాయి. అతడి ప్రకారం .. జాన్వీ ఇప్పుడు సరైన చోటులోనే ఉంది. జాన్వీకి హిందీలో కంటే తెలుగులోనే క్రేజ్ ఎక్కువ. అతిలోక సుందరి శ్రీదేవి నటవారసురాలు గనుక ప్రజలు నెత్తిన పెట్టుకుంటారు. అందువల్ల జాన్వీ ఎదగాలని ఇక్కడ అందరూ పాజిటివ్ గా కోరుకుంటారు. అందువల్ల జాన్వీ టాలీవుడ్ అవకాశాలను వదులుకోకూడదని, ఇక్కడే కొనసాగాలని కూడా అశోక్ కోరుకున్నారు.అయితే అతడి వ్యాఖ్యలను కొందరు తప్పు పడుతున్నారు. జాన్వీ కపూర్ ని ఒకే పరిశ్రమకు కట్టుబడి ఉండాలని నియంత్రిస్తున్నారా? అని ప్రశ్నించారు. హద్దు దాటాడని కొందరు విమర్శించారు. అతడు ఆమె కెరీర్ గురించి మాట్లాడకూడదని కూడా అన్నారు.అయితే అశోక్ సలహాను జాన్వీ కపూర్ లైట్ తీసుకోకూడదు. అభిమానులూ అర్థం చేసుకోవాలి. అతిలోక సుందరి శ్రీదేవిని తెలుగు ప్రజలు తమ సొంత మనిషిగా, తమ ఇంటి ఆడపడుచుగా అభిమానించి ప్రేమిస్తారు. శ్రీదేవి కోసం చెవి కోసుకునే ఫ్యాన్స్ ఉన్నారు ఇక్కడ. మామ్ ఇప్పుడు లేకపోయినా .. తన కోసం ప్రారంభమైన అభిమాన సంఘాలు దశాబ్దాలుగా యాక్టివ్ గా కార్యక్రమాలు చేపడుతూనే ఉన్నాయి. అందువల్ల తెలుగు రాష్ట్రాల్లో భారీ ఫ్యాన్ బేస్ జాన్వీకి అదనపు బలంగా మారుతుంది. ఒకవేళ జాన్వీకపూర్ హిందీ పరిశ్రమ మత్తులో అక్కడికి వెళ్లినా తనకు నటవారసురాళ్ల నుంచి బలమైన పోటీ ఉంది. అక్కడ గుంపులో గోవిందంలా తనను పట్టించుకునేవాళ్లు ఉండరు. ఇక్కడ అలా కాదు.. ప్రజలు జాన్వీలో శ్రీదేవిని చూసుకోవడానికి పోటీపడతారు. ఇవన్నీ జాన్వీ అర్థం చేసుకుంటుందనే భావిద్దాం.ఎన్టీఆర్ సరసన %-%దేవర-1%-%లో నటించిన జాన్వీ తదుపరి రామ్ చరణ్ పెద్దిలోను కీలక పాత్రతో మెప్పించనుంది. ఎన్టీఆర్, చరణ్ తర్వాత బన్ని, ప్రభాస్, సాయి ధరమ్ తేజ్ లాంటి హీరోలతో జాన్వీ అవకాశాలు అందుకోవడం కష్టమేమీ కాదని కూడా విశ్లేషిస్తున్నారు. చరణ్ సరసన పెద్ది చిత్రం నుంచి విడుదలైన తొలి సింగిల్ గ్లింప్స్ ఇంటర్నెట్ ని షేక్ చేస్తోంది. దేవర తర్వాత పెద్ది కూడా పెద్ద విజయం సాధించి జాన్వీకి బిగ్ బూస్ట్ నిస్తుందని అభిమానులు భావిస్తున్నారు.

సంక్రాంతి తర్వాత సమ్మర్ సమరమే!

ఈ సంక్రాంతి సీజన్ %-%ఆల్కాహాల్%-% రిలీజ్ తో మొదలువుతుంది. అటుపై జనవరి 9న %-%రాజాసాబ్%-, -%జన నాయగన్%-% పోటీ బరిలో ఉన్నాయి. రెండు సినిమాలు ఒకే రోజు రిలీజ్ కావడంతో పోటీ కనిపిస్తోంది. అలాగే %-%మన శంకరవరప్రసాద్ గారు%-, -%భర్త మహాయశులకు%-% లాంటి చిత్రాలు రేసులో ఉన్నాయి. ఆరెండు సినిమాల రిలీజ్ తేదీ ఖరారు కావాల్సి ఉంది. సంక్రాతి టార్గెట్ గానే ఈ రెండు రిలీజ్ కానున్నాయి. అనంతరం %-%పరాశక్తి%-, -%అనగనగా ఒక రాజు%-% లాంటి చిత్రాలు నెలఖారున రిలీజ్ అవుతాయి. దీంతో జనవరి రిలీజ్ లు పూర్తవుతాయి.

ఒక్క రోజు గ్యాప్ లో ఆ ఇద్దరు:

అనంతరం సమ్మర్ హీట్ మొదలు కానుంది. ఫిబ్రవరిలో ఇంత వరకూ ఎలాంటి రిలీజ్ లేవు. దీంతో అసలైన వేడి మార్చి నుంచి మొదలు కానుంది. మార్చి 19న %-%డెకాయిట్%-, -%టాక్సిక్%-% రిలీజ్ అవుతున్నాయి. ఈ రెండు సినిమాలపై పాన్ ఇండియాలో భారీ అంచనాలున్నాయి. రెండు యాక్షన్ థ్రిల్లర్లు కావడంతో బాక్సాఫీస్ వద్ద టఫ్ ఫైట్ తప్పదు. అదే నెల 26న నేచురల్ స్టార్ నాని హీరోగా నటిస్తోన్న %-%ది ప్యారడైజ్%-% భారీ అంచనాల మధ్య రిలీజ్ అవుతుంది. అనంతరం ఒక్క రోజు గ్యాప్ లోనే మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తోన్న %-%పెద్ది%-% పాన్ ఇండియాలో రిలీజ్ అవుతుంది.

అన్నదమ్ములిద్దరు ఒకేసారి:

ప్యారడైజ్ కూడా పాన్ ఇండియా రిలీజ్ కావడంతో? రఎండు సినిమాల మధ్య పోటీ తప్పదు. ఇక ఏప్రిల్ రెండవ వారంలో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటిస్తోన్న %-%ఉస్తాద్ భగత్ సింగ్%-% రిలీజ్ కానుంది. రిలీజ్ తేదీ ప్రకటించాల్సి ఉంది. ఆ సినిమా రిలీజ్ అనంతరం చిరంజీవి హీరోగా నటిస్తోన్న %-%విశ్వంభర%-% కూడా రిలీజ్ అవుతుంది. ఇప్పటికే రిలీజ్ అవ్వాల్సిన సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో జాప్యంగా కారణంగా డిలే అయింది. ఏప్రిల్ లో మాత్రం పక్కా రిలీజ్ అని చిత్ర వర్గాల నుంచి తెలిసింది. అలాగే యంగ్ టైగర్ ఎన్టీఆర్ నటిస్తోన్న%-% డ్రాగన్%-% కూడా సమ్మర్ బరిలో నిలిచే అవకాశం ఉంది.

స్టార్స్ తో పాటు టైర్ 2 హీరోలు:

దేవర%-% తర్వాత తారక్ నుంచి రిలీజ్ అవుతున్న పాన్ ఇండియా ప్రాజెక్ట్ కావడంతో? అంచనాలు భారీగా ఉన్నాయి. ఇక మేలో మేలో %-%ఫంకీ%-, -%గుడఛారి 2%-% లాంటి చిత్రాలు రేసులో ఉన్నాయి. మొత్తంగా ఈ సమ్మర్ లో రిలీజ్ లు భారీగానే కనిపిస్తున్నాయి. కొత్త రిలీజ్ లతో థియేటర్లు కళకళలాడున్నాయి. ఈ ఏడాది సరై సమ్మర్ రిలీజ్ లు లేకపోవడంతో థియేటర్లు వెలవెలబోయిన సంగతి తెలిసిందే. 2026 వేసవి మాత్రం హీటెక్కడం ఖాయం.